Crime Mirror QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

హైదరాబాద్
24-4-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:13
సంచిక: 174

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# కొడంగల్‌ను దొంగదెబ్బ తీసేందుకు కుట్రలు

కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని అడ్డుకున్న అరుణమ్మ

శత్రువు చేతిలో డీకే అరుణ కత్తిలా మారారు

కొడంగల్ ప్రజల ఆశీర్వాదం వల్లే ముఖ్యమంత్రినయ్యా

బీజేపీ- బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేస్తున్నారు

70 ఏళ్లలో పాలమూరుకు ఎంతో అన్యాయం జరిగింది

తనకు శతృవుల. ప్రత్యర్థులు లేరన్న సిఎం రేవంత్

**నారాయణపేట, (క్రైమ్ మిర్రర్):** కొడంగల్‌ను దొంగదెబ్బ తీసేందుకు బీజేపీ బీఆర్ఎస్ నాయకులు కుట్రలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. ఆనాడు మంత్రిగా ఉన్న అరుణ.. మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని అడ్డుకున్నారని మండిపడ్డారు. తాను సీఎంను.. తనకు పాలమూరులో శత్రువులు.. ప్రత్యర్థులు ఎవ్వరూ లేరని చెప్పుకొచ్చారు. లోక్‌సభ ఎన్నికల ముందు కాంగ్రెస్, బీజేపీ నేతలు తీవ్ర విమర్శలు గుప్పించుకుంటున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొందడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పావులు కదుపుతున్నారు.



మిగతా 2లో



# నేటినుంచి కెసిఆర్ బస్సుయాత్ర

బస్సుకు తెలంగాణ భవన్‌లో పూజలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే బస్సు యాత్ర బుధవారం ప్రారంభం కానున్నది. ఈ నేపథ్యంలో కేసీఆర్ యాత్ర కొనసాగించబోయే బస్సుకు తెలంగాణ భవన్‌లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో గులాబీ శ్రేణులు పాల్గొన్నారు. బుధవారం 24 నుంచి వరుసగా 17 రోజుల పాటు సాగే .



# బలహీనవర్గాల ప్రతినిధి కాసాని

అతడిని గెలపించాల్సిన బాధ్యత అందరిది


రాజేంద్రనరగ్‌లో ప్రచారం నిర్వహించిన కెటిఆర్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బలహీన వర్గాలను ఒక్కటి చేసిన బాహుబలి కాసాని జ్ఞానేశ్వర్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

2లో

# కేజ్రీవాల్,కవితలకు మరో 14 రోజుల రిమాండ్

కవిత కేసుపై నేడు మరోమారు విచారణ



# జగన్ పాలనలో తీవ్రంగా నష్టపోయిన రాష్ట్రం

చుక్కల భూముల్లో భారీగా అక్రమాలు

శ్రీకాకుళం కార్మికులకు ప్రత్యేక ఉపాధి

పాతపట్నం ప్రజాగళం సభలో చంద్రబాబు

జడ్జి ముందు ప్రమాణం చేసిన బాబు



9లో

**శ్రీకాకుళం, (క్రైమ్ మిర్రర్):** తండ్రి ఆస్తి మొత్తం కొట్టేసి చెల్లికి వాటా ఇవ్వకుండా.. అప్పు ఇచ్చిన దుర్మార్గుడు జగన్ అని టిడిపి అధినేత చంద్రబాబు విమర్శించారు. జగన్ పాలనలో రాష్ట్రం, ప్రజలు నష్టపోయారన్నారు. రైతుల పొలాల్లో సర్వే రాళ్లపైనా జగన్ తన ఫొటో వేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన ప్రసంగించారు. చుక్కల భూముల్లో భారీగా అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి భూములు కొల్లగొట్టేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో ఎక్కడ చూసినా శ్రీకాకుళం కార్మికులే ఉంటారు. మేం అధికారంలోకి వచ్చాక స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.

## నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

30న విడుదల కాలున్న టెన్త్ ఫలితాలు

తెలంగాణ విద్యాశాఖ వెల్లడి

2లో



# ఓటు మాత్రం ఖచ్చితంగా వేయండి

ఏ పార్టీకి ఓటు వేయాలో మీ ఇష్టం

ప్రజాస్వామ్య బలోపేతానికి పార్టీలు కృషి చేయాలి

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సూచన

మిగతా 2,9లో

# చైల్డ్‌కేర్ లీవ్‌లను తిరస్కరించలేం..

వికలాంగ పిల్లల తల్లులకు చైల్డ్‌కేర్ లీవ్ ఇవ్వొచ్చు

చైల్డ్‌కేర్ లీవ్‌పై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు

# నగరంలో వైభవంగా హనుమాన్ శోభాయాత్ర



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హనుమాన్ జయంతి సందర్భంగా ప్రతీ ఏటా నిర్వహించే వీర హనుమాన్ శోభాయాత్ర సందడిగా ప్రారంభమైంది. గౌలిగూడలోని రామమందిరం నుంచి హనుమాన్ శోభాయాత్ర మొదలైంది.

గౌలిగూడ నుంచి బందోబస్తు మధ్య ప్రారంభం

భారీగా ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు

గౌలిగూడ రామాలయం పూజల్లో పాల్గొన్న కిషన్ రెడ్డి



# నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో పదో తరగతి పరీక్షా ఫలితాలను ఈ నెల 30న మంగళవారం విడుదల చేయనున్నారు. ఆ రోజు ఉదయం 11 గంటలకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలో ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం విడుదల చేస్తారు. ఈ మేరకు ఎస్ఎస్ సీ బోర్డు అధికారికంగా ప్రకటించింది. తెలంగాణలో పదో తరగతి పరీక్షలు మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకూ జరగ్గా.. రాష్ట్రవ్యాప్తంగా 5,08,385 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 2,57,952 మంది బాలురు కాగా.. 2,50,433 మంది బాలికలు. ఏప్రిల్ 3 నుంచి జవాబు పత్రాల స్పాట్ వాల్యూయేషన్ ప్రక్రియ మొదలైంది. ఏప్రిల్ 20తో మూల్యాంకనం పూర్తైంది. రాష్ట్రంలో 11 జిల్లాల్లోని 19 కేంద్రాల్లో ఈ వ్యాల్యూయేషన్ ప్రక్రియ చేపట్టారు. అయితే.. గతేడాదితో పోలిస్తే.. ఈ ఏడాది 10వ తరగతి పరీక్షలు తొందరగా ప్రారంభమైన విషయం తెలిసిందే. అలాగే.. ఫలితాలు కూడా కొంత ముందుగానే విడుదల చేస్తున్నారు. అటు, తెలంగాణ ఇంటర్ ఫలితాలు ఈ నెల 24న ఉదయం 11 గంటలకు విడుదల కానున్నాయి. ఇంటర్ విద్యా మండలి కార్యాలయంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం విడుదల చేయనున్నట్లు ఇంటర్ విద్యా మండలి కార్యదర్శి శ్రుతి ఓజా తెలిపారు. ఇంటర్ ఫస్టియర్, సెకండ్ ఇయర్ పరీక్షల ఫలితాలను ఒకేసారి విడుదల చేయనున్నారు. రాష్ట్రంలో ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు దాదాపు 9,80,978 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో.. 4,78,527 మంది ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు కాగా.. 4,43,993 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఉన్నారు. ఇక ఒకేషనల్ కోర్సులకు సంబంధించి మొదటి సంవత్సరం 48,277 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం 46,542 మంది విద్యార్థులు ఉన్నారు.

# ఓటు మాత్రం ఖచ్చితంగా వేయండి

(మొదటి పేజీ తరువాయి)

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** ఏ పార్టీకి ఓటు వేయాలనుకుంటే ఆ పార్టీకి ఓటు వేయండి...కానీ ప్రజలంతా ఓటింగ్‌లో తప్పకుండా పాల్గొనండి అంటూ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కోరారు. ఓటు అన్నది మన హక్కు అని, అది ప్రజాస్వామ్యాన్ని నిలుపుతుందని అన్నారు. అన్ని రాజకీయపార్టీలు ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అలాగే ఓటర్లు తమ ఓటర్ స్లిప్ వేరిఫై చేసుకోవాలని, ఓటు ఉందా లేదా అన్ని సిరచూసుకోవాలన్నారు. వెంకయ్యనాయుడు నివాసంలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మవిభూషణ్ స్వీకరించిన వెంకయ్య నాయుడును ఢిల్లీలోని తెలుగు సంఘాలు, ప్రముఖులు, జర్నలిస్టులు అభినందించారు. అనంతరం వెంకయ్య మాట్లాడుతూ... తాను చేసిన సేవలను గుర్తించి కేంద్రం పద్మ విభూషణ్ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఉపరాష్ట్రపతిగా పనిచేసిన తరువాత మళ్ళీ రాజకీయాల్లోకి రావడం మంచిది కాదని భవించా.. అందుకే రాలేదని తెలిపారు. ఇకపై ప్రజలతో ఉంటా అని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను, ఇతర అంశాలను నిన్న కూడా ప్రధానితో చర్చించినట్లు చెప్పారు. ఇకపై పార్టీ రాజకీయాల్లోకి వెళ్ళనని తేల్చిచెప్పేశారు. సాధారణ రాజకీయాల గురించి స్పందిస్తూ ఉంటానని తెలిపారు. వచ్చే రోజుల్లో మరింత ఉత్సాహంగా పనిచేస్తానన్నారు. కళాశాలలు, యూనివర్సిటీలు, ఐఐఎం అనేక సంస్థల కార్యక్రమాల్లో పాల్గొంటానన్నారు. ప్రజా జీవితంలో ప్రతిఒక్కరు యాక్టివ్ గా ఉండాలని.. ఎవరి పని వారు సక్రమంగా చేయడమే దేశ భక్తి అని చెప్పుకొచ్చారు. నేతలు పార్టీలు మారడం ట్రెండ్‌గా మారిందని.. ఇది డిస్టబ్రింగ్ ట్రెండ్ అని వ్యాఖ్యలు చేశారు. పదవికి రాజీనామా చేసి ఏ పార్టీలో అయినా చేరొచ్చన్నారు. పదవులకు రాజీనామా చేయకుండా పార్టీలు మారి నేతలను విమర్శించడం సరికాదన్నారు. యాంటీ డిఫెక్షన్ లా ను బలోపేతం చేయాలని తెలిపారు. రాజకీయపార్టీలు ఏం చేయగలుగుతారో అవే మేనిఫెస్టోలో హామీలుగా ఇవ్వాలని సూచించారు. చెట్లకు డబ్బులు కాయవనేది వాస్తవమన్నారు. తాను ఉచితాలకు వ్యతిరేకమన్నారు. విద్య, ఆరోగ్యం ఉచితంగా ఇవ్వాలని.. ప్రజలు కూడా ఉచితాలను ప్రశ్నించాలని అన్నారు. అసభ్యంగా మాట్లాడేవారు, అవినీతి పరులను ప్రజలు తిరస్కరించాలని కోరారు. పార్టీకి నేనిచ్చే స్థానం నా జీవితంలో మారదు. ఆర్టికల్ 370 రద్దు నేను రాజ్యసభ చైర్మన్‌గా ఉన్నప్పుడు ఆమోదం పొందడం జీవితంలో గొప్ప అంశం. లోక్‌సభలో మెజారిటీ ఉన్నా మొదట రాజ్యసభలో ప్రవేశపెట్టారు. సభను వాయిదా వేయకుండా నడిపించా. శాంతియుతంగా చర్చల ద్వారా ప్రజాస్వామ్యయుతంగా ఆర్టికల్ 370 రద్దు బిల్లు ఆమోదం పొందింది. రాజకీయ పార్టీలు వారి సభ్యులను పార్లమెంట్ ప్రొసీడింగ్స్ సరిగా జరిగేలా ట్రెయిన్ చెయ్యాలి. దేశం రోజు రోజుకు ముందుకు వెళ్తుంది. ప్రపంచం భారత్ వైపు చూస్తోంది. శత్రు దేశాలు భారత్‌ను చూసి ఓర్చుకోలేక పోతున్నాయి.

# నేటినుంచి కెసిఆర్ బస్సుయాత్ర

ఈ యాత్రకు ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వడంతో పార్టీ అవసరమైన ఏర్పాట్లను చేస్తున్నది. మే నెల 10 వరకు ఈ బస్సు యాత్ర కొనసాగుతుంది. మిర్యాలగూడలో ప్రారంభమై సిద్దిపేటలో జరిగే బహిరంగసభతో ఈ యాత్ర ముగుస్తుంది. లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కేసీఆర్ బస్సు యాత్రకు శ్రీకారం చుట్టారు. దాదాపు ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒకటి రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో రోడ్‌షోలు ఉండే విధంగా బస్సు యాత్రను ప్లాన్ చేశారు. తమ నియోజకవర్గాల్లో కూడా కేసీఆర్ బస్సు యాత్ర చేయాలంటూ వివిధ నియోజకవర్గాల నేతల నుంచి డిమాండ్ వస్తున్నది. అయితే, సమయం తక్కువగా ఉండటం, ఎండ వేడి దృష్ట్యా కొన్ని నియోజకవర్గాల్లోనే బస్సు యాత్ర చేపట్టాలని నిర్ణయించారు.

# కేజ్రీవాల్,కవితలకు మరో 14 రోజుల రిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** దిల్లీ మద్యం కేసులో అరెస్టయిన ఆప్ జాతీయ కన్వీనర్, దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, భారాస ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు పొడిగించింది. ఈ కేసులో ఇద్దరికీ మరో 14 రోజుల పాటు కస్టడీని పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. మే 7న ఈ నేతలిద్దరినీ కోర్టు ఎదుట హాజరుపరచాలని న్యాయమూర్తి ఆదేశించారు. 2021-22 నాటి దిల్లీ మద్యం విధానంలో అవకతవకలు జరిగాయంటూ గత నెలలో ఈడీ అధికారులు కవిత, కేజ్రీవాల్‌ను వేర్వేరు తేదీల్లో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈడీ కస్టడీ ముగిసిన తర్వాత వీరిద్దరూ తిహాడ్ జైలులోనే ఉంటున్నారు. మరోవైపు, ఇటీవల సీబీఐ కవితను తన కస్టడీకి తీసుకొని విచారించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా.. కవిత బెయిల్ పిటిషన్‌పైనా దిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు విచారణ చేపట్టింది. ఈడీ తరఫున జోయబ్ హుస్సేన్ వాదనలు వినిపించారు. కవితకు బెయిల్ ఇవ్వొద్దని వాదించారు. కవిత అరెస్టు చట్టబద్ధంగానే జరిగిందని, సెక్షన్ 19కి అనుగుణంగా జరిగినట్లు ఈడీ తరఫు న్యాయవాది వివరించారు. కవితను అరెస్టు చేయవద్దని సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఇవ్వలేదు. 2023 సెప్టెంబర్ 26న ఈడీ తదుపరి 10 రోజులు సమన్లు ఇవ్వబోమని అండర్ టేకింగ్ ఇచ్చింది. మార్చి 15న సాయంత్రం 5.20 గంటలకు ఆమెను అరెస్టు చేశాం. తనపై బలవంతపు చర్యలు తీసుకోవద్దని సుప్రీంకోర్టులో కవిత పిటిషన్ వేశారు. సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను మార్చి 19న ఆమె ఉపసంహరించుకున్నారు. కవితకు వ్యతిరేకంగా శరత్‌చంద్రారెడ్డి, బుచ్చిబాబు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, రాఘువ వాంగ్మూలాలు ఇచ్చారు. కవితను సూర్యాస్తమయం లోపే అదుపులోకి తీసుకున్నాం. కవిత అరెస్టు సాయంత్రం 5.20గంటలకు జరిగింది.కవిత అరెస్టు రోజు హైదరాబాద్‌లో సూర్యాస్తమయం సాయంత్రం 6.26గంటలకు అయ్యింది. ఇండోస్పిరిట్స్ కంపెనీలో కవిత బినామీగా అరుణ్ పి÷-ళ్లై ఉన్నారు. అరెస్టుకు గల కారణాలు చెప్పి కవిత సంతకం తీసుకున్నాం. అరెస్టు చేసిన 24గంటల్లో కోర్టులో హాజరుపరిచాం. సౌత్‌గ్రూప్‌లోని ఇతర వ్యక్తులకు ప్రేమ్ మండూరి బినామీగా ఉన్నారు‘ అని ఈడీ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. దీనిపై సుదీర్ఘ వాదనలు వినిపించేందుకు అవకాశం ఇవ్వాలని న్యాయస్థానాన్ని కోరారు. దీంతో తదుపరి విచారణను కోర్టు బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేసింది. ఈడీ వాదనలు పూర్తయిన తర్వాత కవిత తరఫు న్యాయవాదులు కౌంటర్ వాదనలు వినిపించనున్నారు. ఈ క్రమంలో దేశ వ్యాప్తంగా పెనుసంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత .. ఇప్పట్లో జైలునుంచి బయటికి వచ్చే పరిస్థితులు మాత్రం అస్సలు కనిపించట్లేదు.

# కొడంగల్‌ను దొంగదెబ్బ తీసేందుకు కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యర్థి పార్టీలైన బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై ఘాటు వ్యాఖ్యలు చేస్తున్నారు. మంగళవారం నాడు నారాయణ పేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సభకు సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి హాజరయ్యారు. కాంగ్రెస్ క్యాడర్‌కు పార్లమెంట్ ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎన్నికలకు సంబంధించి పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు 7 వేల మెజార్టీతో తనను గెలిపించి ఎమ్మెల్యే చేశారని.. నేడు 30 వేల మెజార్టీతో సీఎంగా చేశారని గుర్తుచేశారు. ఇప్పుడు ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ మనపై ప్రేమతో సీఎం పదవి ఇచ్చారని.. టీపీసీసీ చీఫ్ పదవి ఏకకాలంలో ఇచ్చారని తెలిపారు. చేయిచాపి అడిగే స్థాయి నుంచి.. ఇప్పుడు రాష్ట్రంలో ఏది కావాలన్నా ఇచ్చే స్థాయికి ఈ కొడంగల్ ఎదిగిందని ఉద్ఘాటించారు. బీజేపీ మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణపై రేవంత్ పంచుల వర్షం కురిపించారు. 'నరేంద్ర మోదీ కత్తి.. పాలమూరు కడుపులో పొడిచేందుకు ప్రయత్నిస్తోంది. ఆమె తో నాకు పోటీ లేదు. మీ సొంత ఊరిలోనే మీ పార్టీ డిపాజిట్ కోల్పోయింది.. మీకు నాకు ఏం పోటీ' అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.శత్రువు చేతిలో డీకే అరుణ కత్తిలా మారారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ ప్రజల ఆశీర్వాదం వల్లే తాను తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యానన్నారు. 33 వేల ఓట్ల మెజార్టీతో తనని గెలిపించారని తాను నామినేషన్ వేశాక ఒక్కసారి కూడా కొడంగల్ రాలేదని తెలిపారు. అయినా కొడంగల్ ప్రజలు తనని గుండెల్లో పెట్టుకుని చూశారని సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ పర్యటనలో పేర్కొన్నారు. కేసీఆర్‌లా తాను ఫామ్ హౌస్‌కు పరిమితమవ్వలేదని రోజుకు 18 గంటలు కష్టపడుతున్నాని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి రాలేదని కానీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి 5 సార్లు వచ్చానని అన్నారు. బీజేపీ- బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేస్తున్నారని పేర్కొన్నారు. 70 ఏళ్లలో పాలమూరుకు ఎంతో అన్యాయం జరిగందన్నారు. కృష్ణా-వికారాబాద్ రైల్వే లైన్‌లో ఎలాంటి పురోగతి లేదని చెప్పారు. అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే కొడంగల్‌కు 5 వేల కోట్ల రూపాయల నిధుల తీసుకొచ్చామని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. 4 వేల కోట్ల రూపాయలతో మక్తల్- నారాయణపేట్- కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని తీసుకొచ్చామని.. దీంతో లక్షా 30 వేల ఎకరాలకు నీటిని ఇస్తామని అన్నారు. కృష్ణా జలాలను అడ్డుకున్నది డీకే అరుణ అని ఫైర్ అయ్యారు. పాలమూరు అభివృద్ధిని అడ్డుకుంది డీకే అరుణ అని అన్నారు. తనకు డీకే అరుణపై కోపం లేదని తెలిపారు. శత్రువు చేతిలో సురకత్తివై డీకే అరుణ పాలమూరు కడుపును పొడుస్తున్నారని మండిపడ్డారు. పదేళ్లు నరేంద్ర మోదీ ప్రధానిగా ఉన్నా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హెూదా ఎందుకు తేలేదని సీఎం రేవంత్ రెడ్డి డీకే అరుణపై విమర్శల వర్షం గుప్పించారు. పాలమూరు మీద సవతి ప్రేమ చూపించిన కేసీఆర్ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును కమీషన్ల కోసం వాడుకున్నారని ఫైర్ అయ్యారు. ఐదేళ్లు తనకు అండగా ఉండండి వందేళ్ల అభివృద్ధి చేసుకుందామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇప్పటికే 5 గ్యారంటీలను అమలు చేశామని.. పంద్రాగస్టులోపు రైతురుణ మాఫీ చేస్తామని తెలిపారు. తాను బాధ్యత తీసుకున్న రోజు రూ. 3900 కోట్ల లోటు బడ్జెట్ ఉందని 5 నెలల్లో రూ. 26 వేల కోట్లు అప్పు కట్టానని స్పష్టం చేశారు. ఆర్టీసీ సంస్థ నష్టాల్లో ఉంటే ఆదుకున్నామని తెలిపారు.

# బలహీనవర్గాల ప్రతినిధి కాసాని




(మొదటి పేజీ తరువాయి)

కాసాని ఎంతోకాలంగా రాజకీయాల్లో ఉంటూ ప్రజల కోసం పనిచేశారని అన్నారు. నిజాయితీగా మారుపేరుగా నిలిచారని అన్నారు. మంగళవారం చేవెళ్ల లోక్‌సభ పరిధిలోని రాజేంద్రనగర్‌లో కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ సందర్భంగా బద్వేల్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బలహీనవర్గాలకు సీట్లు ఇస్తే గెలవరన్న అపవాదు ఉందన్నారు. కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి అది తప్పని నిరూపించాలన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజక వర్గంలో మొదటి సారిగా బీసీ అభ్యర్థి బరిలో ఉన్నారని తెలిపారు. కాసానిని గెలిపించుకోవాల్సిన భాధ్యత అందరిపై ఉందన్నారు. మోదీకి, ఎన్డీఏ కూటమికి 400 కాదు..200ల సీట్లు కూడా వచ్చేలా లేవన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా 100 నుంచి 150 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదని చెప్పుకొచ్చారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చేదెవరైనా మన వద్దకు రావాలంటే బీఆర్ఎస్‌కు మంచి సీట్లు రావాలన్నారు. బీఆర్ఎస్‌కు 8 నుంచి 10 సీట్లు ఇస్తే మనం చెప్పినట్లే కేంద్రంలో ఉన్న ప్రభుత్వం వింటదని చెప్పుకొచ్చారు. తల్లి పాలు తాగి రొమ్ము గుద్దిన రంజిత్ రెడ్డి, కొండా విశ్వేశ్వర్ రెడ్డికి బుద్ధి చెప్పాలన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పారిపోయే పిరికిపందలకు తప్పకుండా బుద్ధి చెప్పాలని కేటీఆర్ పేర్కొన్నారు. శ్రీరాముడు బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యే కాదు.. రాముడు అందరివాడు.. అందరికీ దేవుడు అని కేటీఆర్ స్పష్టం చేశారు. బీజేపీ ఓడిపోయినా కూడా శ్రీరాముడికి ఏం కాదు అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ పదేండ్లలో తెలంగాణ ఏం చేశారంటే బీజేపోళ్లకు చెప్పడానికి ఏం లేదు. ఏమన్న అంటే జైశ్రీరాం తప్ప ఇంకోటి లేదు. తెలంగాణకు ఒక్క కాలేజీ, పాఠశాల ఇవ్వలేదు. గుడికి పైసలు ఇవ్వలేదు. ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వలేదు. శ్రీరాముడితో పంచాయితీ లేదు. రాముడు బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీ కాదు.. రాముడు అందరివాడు.. అందరికీ దేవుడు. బీజేపీ ఓడిపోయిన తర్వాత కూడా శ్రీరాముడు మంచిగా ఉంటడు. ఏం ఫరక్ పడదు. మతం పేరుతో రాజకీయం చేయడం, ఓట్లు దండుకోవడానికి ప్రయత్నిస్తున్న బీజేపీకి బుద్ధి చెప్పాలని కేటీఆర్ సూచించారు. ఆడబిడ్డలు ఆలోచించి ఓటేయాలి. 2014లో మోదీ ప్రధాని అయినప్పుడు సిలిండర్ ధర తక్కువగా ఉండే. ఇప్పుడు పెంచిండు. మోదీ దేవుడు అని బండి సంజయ్ అంటుండు. మోదీ ఎవరికి దేవుడు..? పెట్రోల్ ధరల పెంచినందుకా..? సరుకు రవాణా ఛార్జీలు పెంచి నిత్యవసరాలు పెంచి బతుకులు ఆగం చేసినందుకు దేవుడా..? జై శ్రీరాం అంటే మనందరం మొక్కుదాం.. తెలంగాణకు నయా పైసా పని చేయని బీజేపీని మాత్రం ఓట్లతోనే తొక్కుదాం.. బుద్ధి చెబుదాం అని కేటీఆర్ అన్నారు.కృష్ణా జలాల్లో మన వాటా తేల్చాలని పదేండ్ల నుంచి కేసీఆర్ అడిగితే ఇంతరకు స్పందన లేదు. వాటా తేల్చలేదు. నీటి చుక్క పంచలేదు. పాలమూరు ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇవ్వండి అంటే అది లేదు. ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారు. బీజేపీని అడ్డుకునేది ఎవరైనా ఉన్నారంటే అది కేసీఆర్ మాత్రమే. ఈటల, రఘునందన్ రావు, అర్వింద్, సోయం బాపురావును ఓడించిందెవరు. కిషన్ రెడ్డిని పోటీ చేసేందుకే భయపడేలా చేసిందే బీఆర్ఎస్ అన్న విషయం గుర్తుంచుకోవాలె. రంజిత్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరిన వెంటనే చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ పని అయిపోయింది. ఈ నియోజకవర్గంలో చేవెళ్ల మూడో స్థానానికి పరిమితం అవుతుంది అని కేటీఆర్ తెలిపారు.

# కెసిఆర్ మోకాళ్ల యాత్ర చేసినా లాభం లేదు

**నల్లగొండ, భువనగిరిలో కాంగ్రెస్‌దే విజయం**

**జగదీశ్ రెడ్డి అతిగా మాట్లాడితే ఊరుకునేది లేదు: కోమటిరెడ్డి**

**నల్గొండ,(క్రైమ్ మిర్రర్):** కేసీఆర్ బస్సు యాత్ర కాదు.... మోకాళ్ళ యాత్ర చేసినా నల్గొండ, భువనగిరిలలో బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్ రాదంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో ఓటమికి మించి పార్లమెంటులో ఓడిపోతున్నారని మంత్రి అన్నారు బీఆర్ఎస్ మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి, కోమటిరెడ్డి బ్రదర్స్ మధ్య వార్ ఏపాటితో అందరికీ తెలిసిందే. ఒకరిపై ఒకరు సవాళ్లు, ప్రతిసవాళ్లు విసుకుంటూ దుమ్మెత్తిపోస్తుంటారు. తాజాగా జగదీష్‌రెడ్డిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మరోసారి విరుచుకుపడ్డారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 14సీట్లు గెలుస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.... మూడుసార్లు మూడు నాలుగు వేలతో గెలిచినాయాన లీడర్ కాదని అన్నారు. మిర్యాలగూడలో మందు అమ్మిన కేసు ఇప్పటికీ ఉందని.. మూడు మర్డర్ కేసులో ఉన్నారన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ గురించి జగదీష్ రెడ్డి మరోసారి మాట్లాడితే దెబ్బలు తింటారని హెచ్చరించారు. తన స్థాయికి అలాంటి వ్యక్తి గురించి మాట్లాడడం ఇదే చివరిసారి అంటూ జగదీష్‌రెడ్డిపై విరుచుకుపడ్డారు. జగదీష్ రెడ్డికి సుఖేందర్ రెడ్డి చాలన్నారు.

# నగరంలో వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

(మొదటి పేజీ తరువాయి)

గౌలిగూడ నుంచి తాడ్‌బండ్ వీరాంజనేయ స్వామి ఆలయం వరకు ఈ యాత్ర కొనసాగనుంది. గౌలిగూడ రామ్ మందిర్ నుంచి కాచిగూడ, నారాయణ గూడ, ఆర్టీసీ క్రాస్ రోడ్డు, బన్సీలాల్ పేట్ మీదుగా తాడ్‌బండ్ హనుమాన్ టెంపుల్ వరకు శోభయాత్ర సాగనుంది. దాదాపు 13 కిలో మీటర్ల మేర శోభాయాత్ర కొనసాగనుంది. శోభాయాత్రలో పెద్ద సంఖ్యలో హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.మరోవైపు శోభాయాత్రకు ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. టాస్క్‌ఫోర్స్ పోలీస్‌తో పాటు రాపిడ్ యాక్షన్ ఫోర్స్, ఆక్టోపస్ పోలీసులతో భద్రత ఏర్పాటు చేశారు. శోభాయాత్ర జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్‌ను మళ్లించారు. దాదాపు 44 చోట్ల ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నామని.. ప్రత్యామ్నాయ మార్గాలు వెళ్లాలని పోలీసులు సూచించారు. జై హనుమాన్.. జై శ్రీరామ్ అంటూ భక్తుల నినాదాలతో శోభాయాత్ర కొనసాగుతోంది. గౌలిగూడ మందిర్ నుంచి శోభాయాత్ర ప్రారంభమైంది. గౌలిగూడ నుంచి సికింద్రాబాద్ తాడ్‌బండ్ హనుమాన్ టెంపుల్ వరకు యాత్ర సాగనుంది. దాదాపు 13 కిలోమీటర్ల మేర యాత్ర సాగనుంది. శోభాయాత్రను పురస్కరించుకుని గౌలిగూడ రామ మందిర్‌లో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి , ఎమ్మెల్యే రాజాసింగ్ , మాజీమంత్రి ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. అయోధ్యలో రాంమందిర నిర్మాణం తర్వాత వచ్చిన మొదటి హనుమాన్ జయంతిని దేశవ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో చేసుకుంటున్నారన్నారు. 550 ఏళ్ళ తర్వాత రాం మందిర్‌లో దివ్యమైన రాముణ్ణి ప్రతిష్టించుకున్నామని తెలిపారు. ప్రతీ ఏడాది లాగే ఈ ఏడాది వైభవంగా హైదరాబాద్‌లో హనుమాన్ శోభాయాత్ర జరుగుతుందన్నారు. రాముడు దేశంలోని 140 కోట్ల మందికి దేవుడన్నారు. అందరూ శ్రీరామ చంద్రుణ్ణి దర్శించుకోవచ్చని వెల్లడించారు. ప్రతీసారి లాగే ఈసారి గ్రాండ్‌గా హనుమాన్ శోభాయాత్ర జరుగుతోందని ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. తనపై కావాలని పోలీసులు కేసులు పెట్టారని మండిపడ్డారు. శ్రీరామనవమి శోభాయాత్ర సందర్భంగా సుల్తాన్ బజార్, అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్లలో అక్రమ కేసులు పెట్టారన్నారు. పోలీసులు శోభాయాత్రను లేట్ చేశారని.. తనకేమీ కేసులు కొత్తకాదన్నారు. దేశం కోసం ధర్మం కోసం పని చేస్తున్నానని ఎమ్మెల్యే రాజాసింగ్ పేర్కొన్నారు.

## ధాన్యానికి పెరుగుతున్న డిమాండ్

### ధాన్యం సేకరణకు పక్కా ప్రణాళిక

**నిజామాబాద్,, (క్రైమ్ మిర్రర్):** ఈసారి దేశీయంగా ధాన్యానికి మంచి డిమాండ్ ఉందని భావిస్తున్నారు. దీనికితోడు జిల్లాలో సాగు విస్తీర్ణం కూడా పెరిగింది. మరోవైపు ధాన్యం సేకరణకు ఇప్పటినుంచే పక్కాగా కార్యాచరణ చేస్తున్నారు. గత యేడాదితో పోలిస్తే జిల్లాలో ఈసారి పెద్దఎత్తున దిగుబడులు వస్తాయన్నారు. సాధారణ సాగుకు మించి వరిసాగును రైతులు చేశారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఇప్పటికే ఆయా శాఖల అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు స్పష్టమైన ఆదేశాలు వెళ్ళాయి. రైతులు నష్టపోకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన పూర్తిస్థాయిలో మద్దతు ధర అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గతంలోనే సిఎం రేవంత్ ఆదేశాలు ఇచ్చారు. మరోవైపు జిల్లాలో ధాన్యం సేకరణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో రైతులు వరికోతలు మొదలుపెట్టడంతో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేం దుకు సిద్ధమవుతున్నారు. జిల్లాలో సన్న రకం, దొడ్డురకం ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయనున్నారు. సాగుచేసిన సన్న రకం ధాన్యాన్ని రైతులు ఎక్కువగా ప్రైవేట్‌కే అమ్ముకు నేందుకు మొగ్గుచూపుతుండగా దొడ్డురకం ధాన్యాన్ని మాత్రం కొనుగోలు కేంద్రాల్లో కొనేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా శాఖల అధికారుల సమన్వయంతో కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. బోధన్ డివిజన్‌తో పాటు ఆర్మూర్ డివిజన్‌లోని కొన్ని మండలాల్లో సన్నరకాలను రైతులు బయటనే అమ్మే అవకాశం ఉంది. ధాన్యం తరలింపుకోసం జిల్లా వ్యాప్తంగా వాహనాలను అందుబాటులో ఉంచేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. కలెక్టర్ ఆదేశాలతో అధికారులు పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు కోసం ఏర్పాట్లు చేస్తున్నారు.

## అకాల వర్షాలతో రైతులపై దెబ్బ

### భారీగా నష్టపోయిన రైతులు

**హైదరాబాద్,, (క్రైమ్ మిర్రర్):** అకాల వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. భారీ వర్షాలు మరోసారి రైతులను నట్టేట ముంచాయి. చేతికొచ్చిన పంటను నేలపాలు చేశాయి. వడగండ్లు, ఈదురుగాలులతో కురిసిన వానలు తీరని నష్టాన్ని మిగిల్చాయి. కోతకొచ్చిన మక్క, వరి చేన్లు నేలకొరిగి పోగా.. కల్లాలు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసుకున్న వడ్లు తడిసిపోయాయి. వాన నీటిలో కొట్టుకు పోయాయి. పక్వానికొచ్చిన మామిడి కాయలన్నీ రాలిపోయాయి. చేతికొచ్చిన పంట నీటిపాలు కావడంతో అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ, సూర్యపేట్ జిల్లాలో రైతులు భారీగా నష్టపోయారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట అకాల వర్షాలకు ఆగమవుతుండడంతో లబోదిబోమని మొత్తుకుంటున్నారు రైతులు. ఇకపోతే పలుచోట్ల సకాలంలో నీరు అందక పంటలు ఎండిపోయాయి. ఈ సంవత్సరం అకాల వర్షాలకు తోడు నీటి సమస్య కూడా తోడయ్యింది. అకాల వర్షాలతో పంటలు దెబ్బతినడంతో మంత్రులు జిల్లాల్లో స్వయంగా పరిశీలించారు. త్వరలోనే పంట నష్టాలన్ని లెక్కకట్టి పరిహారం అందచేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు. అకాల వర్షాలతో ఎన్నడూ లేని విదంగా పూర్తి పంట నష్టపోయిన ప్రాంతాల్లో బిఆర్ఎస్ నేతలు ఆయా ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి పరిస్థితులను పరిశీలించారు. రైతులలో భరోసా నింపారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వం తమను ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు. పలు జిల్లాల్లో వాణిజ్య పంటలు నేలకొరిగాయి.

## కాంగ్రెస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

### మార్నింగ్ వాకర్స్‌ను కలిసి బలరామ్ ప్రచారం



**భద్రాచలం,, (క్రైమ్ మిర్రర్):** మానుకోట కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మార్నింగ్ వాక్ లో ప్రచారం చేపట్టారు. మంగళవారం ఉదయం భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మార్నింగ్ వాక్ చేస్తూ ప్రచారం చేసారు. మార్నింగ్ వాకర్స్ తో సమావేశమైన బలరాం నాయక్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆయనతో పాటు మాజీ గ్రంథాలయ చైర్మన్ బోగాల శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు తోటకూర రవి శంకర్,పట్టణ అధ్యక్షులు పరిమి శ్రీనివాస్,డోర్నకల్ నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల కోఆర్డినేటర్ జూలకంటి సీతారాం రెడ్డి, బొలిశెట్టి రంగారావు,రాసమల్ల రాము,ఎస్ కె అలీ పాషా,సిద్ది గణెళిష్,బస్వ రాజు తదితరులు పాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ, కెసిఆర్ మధ్య చీకటి ఒప్పందం ఉందని విమర్శించారు. బిఆర్ఎస్ కుట్రపూరిత రాజకీయాలను తిప్పికొట్టాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కెసిఆర్‌కు మాదిరిగానే పార్లమెంట్ ఎన్నికల్లో మోడీని తిరస్కరించాలని పిలుపునిచ్చారు. బిజెపి మతాలు, భాషల మధ్య చిచ్చుపెట్టి నీచ రాజకీయాలు చేస్తోందని దుయ్యబట్టారు. రాముడి పేరుతో ఎంతకాలం రాజకీయాలు చేస్తారని విమర్శించారు. కెసిఆర్ అవినీతి, ధరణితో కొల్లగొట్టిన భూములపై విచారణ కోసం బిజెపి నేతలు ఎందుకు సిబిఐని తీసుకుని రాలేదని నిలదీశారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానన్న నరేంద్ర మోడీ నల్ల చట్టాలు తెచ్చి అదానీ, అంబానీలకు తాకట్టు పెట్టారని విమర్శించారు. స్విస్ బ్యాంకులో దాచిన రూ.లక్షల కోట్ల నల్ల ధనాన్ని తెచ్చి జన్‌ధన్ ఖతాల్లో వేస్తానని విస్మరించారని, ఏడాదికి కోటి ఉద్యోగాలు ఏమయ్యాయని అన్నారు. మోడీకి ఓట్లు ఎందుకు వేయాలని అన్నారు. మతం, దేవుడు పేరుతో రాజకీలు చేసే బిజెపిని పొలిమేరల వరకు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.

## బైక్‌పై నుంచి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

### యువకుడు దుర్మరణం

**హైదరాబాద్,, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ నగరంలోని ఉప్పల్‌లో ఘోర ప్రమాదం జరిగింది. మంగళవారం ఉదయం ఓ యువకుడు బైక్‌పై వెళు తుండగా అది స్కిడ్ అయింది. దీంతో బైక్ వెనుకాల దూసుకొచ్చిన ఆర్టీసీ బస్సు ఆ యువకుడి పైనుంచి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతుడిని వర్షిత్ రెడ్డిగా గుర్తించారు. కొడుకు మృతదేహాన్ని చూసి అతని తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు. ఈ ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## అదుపుతప్పి చెట్టును ఢీకొన్న బైక్

**పెద్దపల్లి,, (క్రైమ్ మిర్రర్):** పెద్దపల్లి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. బైక్ అదుపు తప్పి చెట్టును ఢీ కొనడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన ఇప్పలపల్లి శివారులో చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామ పరిధిలోని జగ్గయ్యపల్లెకు చెందిన ఉప్పుల దేవేందర్(33)ద్విచక్ర వాహనం పై నుంచి పడి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దేవేందర్ సోమవారం రాత్రి కాల్వ శ్రీరాంపూర్‌కి వెళ్లి స్వగ్రామమైన మల్యాల గ్రామ పరిధిలోని జగ్గయ్య పల్లెకు వస్తుండగా ఇప్పలపల్లి శివారులో ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు.

# బంగారం ధరలతో దడ

### వరుసగా వేల్లో పెరుగుదల.. స్వల్పంగా తగ్గుదల



**హైదరాబాద్,, (క్రైమ్ మిర్రర్):** బంగారం పేరు వింటనేనే దడ పుట్టే పరిస్థితి వచ్చింది. ఆల్‌టైమ్ రికార్డ్‌తో గోల్డ్ ధరలు పరగులు పెడుతున్నాయి. కేవలం రెండు నెలల్లోనే సుమారు రూ. 15 వేల వరకు బంగారం ధర పెరగడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న పరిస్థితులు, యుద్ధ వాతావరణ నేపథ్యంలో గోల్డ్ ధరలు జెట్ స్పీడ్‌తో దూసుకుపోతున్నాయి. ఇక ఈ ఏడాది చివర నాటికి తులం బంగారం ధర కచ్చితంగా రూ. 80 వేల వరకు చేరుకోవడం స్పష్టంగా కనిపిస్తోంది. ఇదిలా ఉంటే వరుసగా ప్రతీ రోజూ పెరుగుతూ వచ్చిన బంగారం ధరలకు గత రెండు రోజులుగా బ్రేక్‌లు పడుతున్నాయి. సోమవారం స్వల్పంగా తగ్గి బంగారం ధర మంగళవారం మరోసారి తగ్గుముఖం పట్టింది. దేశవ్యాప్తంగా పలు ప్రధాన నగరల్లో బంగారం ధరలో కాస్త తగ్గుదల కనిపించింది. మరి ఈ రోజు దేశంలోని పలు ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు చూద్దాం..దేశ రాజధాని న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 67,690కాగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 73,830గా ఉంది. ఇక ముంబయిలో 22 క్యారెట్ల ధర రూ. 67,540, 24 క్యారెట్ల ధర రూ. 73,680 వద్ద కొనసాగుతోంది. అలాగే చెన్నైలో 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 68,440, 24 క్యారెట్ల ధర రూ. 74,660 వద్ద కొనసాగుతోంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ. 67,540 కాగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 73,689 వద్ద కొనసాగుతోంది. ఇక తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే హైదరాబాద్‌లో ఈరోజు 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 67,540కాగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 73,689 వద్ద కొనసాగుతోంది. ఇక విజయవాడతోపాటు విశాఖపట్నంలోనూ ఇదే ధరలు కొనసాగుతున్నాయి. దిలా ఉంటే వెండి ధరలు కూడా తగ్గుముఖం పట్టాయి. దేశంలోని పలు ప్రధాన నగరాల్లో ఈరోజు కిలో వెండిపై రూ. 100 వరకు తగ్గింది. దీంతో ఢిల్లీతో పాటు ముంబయి, కోల్‌కతా, పుణె వంటి నగరాల్లో కిలో వెండి ధర రూ. 85,400గా ఉంది. అలాగే చెన్నై, కేరళ, హైదరాబాద్, విజయావడ, విశాఖపట్నంలో కిలో వెండి ధర అత్యధికంగా రూ. 88,900 వద్ద కొనసాగుతోంది.




## వెలిచాల నామినేషన్‌లో పాల్గొన్న మంత్రి

### పార్టీ ఆదేశాల మేరకే పాల్గొన్నట్లు ప్రకటన

**హైదరాబాద్,, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ పార్టీ పెద్దల సూచన మేరకు, పార్టీ నాయకత్వం ఏకగ్రీవంగా వెలిచాల రాజేందర్ నామినేషన్‌లో పాల్గొన్నట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈరోజు,రేపో పార్టీ అభ్యర్థి అధికారిక ప్రకటన వస్తుందని ప్రభాకర్ అన్నారు. కరీంనగర్‌లోని ఇందిరా భవన్‌లో డీసీసీ అధ్యక్షుడు, మాన కొండూరు ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారాయణతో కలిసి సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మొదటి దశ ఓటింగ్ ముగిసిన తర్వాత ప్రధాని మోదీ వెన్నులో వణుకు పుడుతోందనికాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ముస్లింలకు ఆస్తులు పంచుతుందని మోదీ చెప్పడం బాధాకరమన్నారు. ప్రధాని స్థాయిలో ఉన్న వ్యక్తి అలా మాట్లాడటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం వహించాల్సిన మోదీ నీచంగా మాట్లాడారని మండిపడ్డారు.ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ప్రజాస్వామ్య పాలనపై ఆ పార్టీకి ఏ మాత్రం గౌరవం లేదని విమర్శించారు. గతంలో మాజీ ప్రధాని మన్మోసింగ్ మాట్లాడిన వీయోడును వక్రీకరించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా పరిపాలించింది. ప్రజలంతా గమనించి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. బీజేపీకి ఓటేస్తే దేశ సమగ్రతకే ప్రమాదకరమన్నారు.

## రేవంత్ హామీలు నమ్మశక్యం కాదు

### డబ్బులు లేకుండా రుణమాఫీ ఎలా సాధ్యం

### మల్కాజిగిరి అభివృద్ధి బాధ్యత తనదేనన్న ఈటెల



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సిఎం రేవంత్ రెడ్డి హామీలు నమ్మశక్యంగా లేవని, డబ్బులు లేకుండా రుణమాఫీ ఎలా సాధ్యం అవుతుందని అన్నారు. ఇందుకు రాష్ట్ర ఖజానానే నిదర్శనమని అన్నారు. మల్కాజిగిరి అభివృద్ధి బాధ్యత తనదేనన్న ఈటెల మల్కాజ్‌గిరి అభివృద్ధి నా భాధ్యత అంటూ ప్రజలకు హామీనిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి నాలుకకు నరం లేకుండా హామీలు ఇస్తున్నారని, ఆగస్టులో తప్పకుండా రైతు రుణమాఫీ చేస్తానంటూ నమ్మబలికిస్తున్నాడని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా తెలిసిన వాడిగా నమ్మలేకపోతున్నానని ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం మల్కాజిగిరి వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని బండచెరువు మార్నింగ్ వాకర్స్‌తో సమావేశం అనంతరం తరుణ ఎవెన్యూ గేటెడ్ కమ్యునిటీ నిర్వాహకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఈటల మాట్లాడారు. లిక్కర్ పై వచ్చే ఆదాయం పాజిటివ్ ఆదాయం కాదని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే లక్షల కోట్ల నిధులు కావాలని, ఆదాయం లేకుండా ఏ విధంగా హామీలు అమలు చేస్తారో ప్రజలే ఆలోచించాలని ఈటల రాజేందర్ అన్నారు. ఎలక్షన్ ఓరియంటెడ్ తప్ప పీపుల్స్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్ గురించి రేవంత్‌రెడ్డి ఆలోచన చేయడం లేదని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, నాయకులు వికే మహేష్, తరుణ ఎన్‌క్లేవ్ గేటెడ్ కమ్యునిటీ ప్రతినిధి జయకుమార్‌లతో పాటు పలువురు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఈటల రాజేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అల్వాల్ సర్కిల్ పరిధిలోని వెంకటాపురం డివిజన్‌లో ఆయన నాయకుల, కార్యకర్తలతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలందరూ పెద్ద ఎత్తున ఎన్నికల్లో పాల్గొని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలినించాలని ఈటల కోరారు. అంతకు ముందు ఆయన స్థానికుడైన తాటికొండ పట్టాభి నివాసంలో బ్రేక్‌ఫాస్ట్?కు హాజరై పలు విషయాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ కౌన్సిలర్ కృష్ణారెడ్డి, మాణిక్యారెడ్డి, శేఖర్, రవికిరణ్, లక్ష్మణ్, మురళీ, మహేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, సుజాత పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థుల నామినేషన్ల దాఖలు

### పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని వినతి






**హైదరాబాద్,, (క్రైమ్ మిర్రర్):** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మంగళవారం తెలంగాణలోని పలు చోట్ల బీఆర్ఎస్ అభ్యర్థులు జోరుగా నామినేషన్లు దాఖలు చేశారు. నల్లగొండ పార్లమెంట్ స్థానానికి భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థిగా కంచర్ల కృష్ణారెడ్డి రెండు సెట్లతో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనకు అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎకస్ నేతలు, తదితరులు ఉన్నారు.ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానానికి భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థిగా ఆత్రం సక్కు రెండు సెట్లతో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి రాజర్షి షాకు అందజేశారు. ఆయన వెంట ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, కోవలక్ష్మి, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పార్లమెంటులో తెలంగాణ హక్కుల పరిరక్షణకై బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న పది సంవత్సరాలు బడుగు, బలహీన వర్గాల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కాంగ్రెస్ నాయకులు అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. బీఆర్ఎస్ గెలుపుతోనే తెలంగాణకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థిగా మాలోతు కవితరెండు నామినేషన్ దాఖలు చేశారు. ఆమె సెట్లతో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి అద్వైత్ కుమార్ సింగ్‌కి అందజేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీకి ఓటేస్తే వచ్చే ప్రయోజనం ఏమి లేదన్నారు. బీఆర్ఎస్ గెలుపుతోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. గతంలో జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
ఎడిటోరియల్
4
బుధవారం
24-4-2024

## ఎడిటోరియల్

**ఇండియా కూటమి ఈసారి బలం ప్రదర్శిస్తుందా లేదా అన్న చర్చ సాగుతోంది. మోడీని ఢీకొట్టి అధికారంలోకి వస్తామని అంటున్నా..సర్వేలు, పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ ఏ మేరకు విజయం సధిస్తుందన్నది ఇప్పుడే చెప్పలేం. తొలిదశ ఎన్నికలు దక్షిణాదిలో జరుగుతున్నాయి. తమిళనాడు, కేరళలో కాంగ్రెస్‌కు మంచి అవకావం ఉందని కూడా సర్వేలు చెబుతు న్నాయి. ఈ క్రమంలో ఆ కూటమి ఏ మేరకు విజయం సాధిస్తుందో చూడాలి.**



# ఇండియా కూటమి బలం ప్రదర్శించేనా?

## తొలిదశలో మంచి ప్రభావం చూపేనా

ఇండియా కూటమి ఈసారి బలం ప్రద్శిస్తుందా లేదా అన్న చర్చ సాగుతోంది. మోడీని ఢీకొట్టి అధికారంలోకి వస్తామని అంటున్నా..సర్వేలు, పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ ఏ మేరకు విజయం సధిస్తుందన్నది ఇప్పుడే చెప్పలేం. తొలిదశ ఎన్నికలు దక్షిణాదిలో జరుగుతున్నాయి. తమిళనాడు, కేరళలో కాంగ్రెస్‌కు మంచి అవకావం ఉందని కూడా సర్వేలు చెబుతు న్నాయి. ఈ క్రమంలో ఆ కూటమి ఏ మేరకు విజయం సాధిస్తుందో చూడాలి. జమిలి ఈ నినాదంతో నేఎన్నికలకు వెళ్లడానికి తొలుత బిజెపి పావులు కదిపినా సాధ్యం కాలేదు. అలా ఎన్నికల్లో ఎక్కువ రాష్ట్రాల్లో గెలిచి.. రాజ్యాంగ సవరణ ద్వారా అధ్యక్ష తరహా పాలనకు తెరతీయాలని భావిస్తోందని రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగింది. ఈ విషయాన్ని పసిగట్టిన ప్రాంతీయ పార్టీల నేతలు  బీజేపీ నినాదానికి అడ్డుకట్ట వేయడమే కాకుండా జాతీయ స్థాయిలో ప్రత్యామ్నాయ శక్తిగా నిలవడానికి పావులు కదిపారు. ఇండియా కూటమిగా ఏర్పడ్డారు. అయినా తాజా పరిణామాలను గమనిస్తే వారు కూడా ఏమంత బలంగా లేరని తెలుస్తోంది. అయితే కలిసి వచ్చే ఇతర ప్రాంతీయ పార్టీలను కూడా కలుపుకుని వెళదామనుకున్నా కాంగ్రెస్‌కు పెద్దగా అండ దొరకడం లేదు. ఎందుకంటే కాంగ్రెస్ గెలిస్తే రాహుల్ ప్రధాని అన్న నినాదంతో అనేక పార్టీలు వెనకంజ వేస్తున్నాయి. అందుకే రాహుల్ కూడా మోడీ వ్యతిరేక నినాదాన్ని ఎత్తుకున్నారు. ఈ మేరకు బీజేపీ యేతర ప్రభుత్వాల సీఎంలతో మంతనాలు జరిపినా పెద్దగా ఫలితం కానలేదు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వంటి నేతలతో చర్చలు జరిపినా కార్యాచరణ కానరాలేదు. బీహార్ సిఎం నితీశ్ కుమార్ లాంటి వారు  భారత రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచేలా యూ టర్న్ తీసుకున్నారు. అయితే కాంగ్రెస్ విపక్ష పార్టీగా విఫలం కావడం కూడా బిజెపికి కలసి వచ్చే అంశం. ఇప్పటికీ

ఆయన జాతీయ రాజకీయాల్లో విజయం సాధిస్తామన్న ధీమాతో కాంగ్రెస్ కూటమి నేతలు ఉన్నారు. అయితే ఇదొక్కట సరిపోదు. కేంద్ర విధానాలను వ్యతిరేకిస్తున్న ప్రజలను కూడగట్టడం అంత సులవు కాదు. వారందరిని కూడగట్టాలి.  బలహీనులపై దాడులు చేసిన మోతుబరులతో రాజీ కుదిర్చే అధికార యంత్రాంగం తీరు మారి, 'చట్టం తన పని తాను చేసుకునేలా' విధానాల రూపకల్పన జరగాలి. గిరిజనుల ఆవాసాలకు కనీసం రోడ్డు కూడా లేదని రాష్ట్ర ప్రభుత్వ గణాంకాలు ఘోషిస్తున్నాయి. మహిళపై నేరాలు నానాటికీ పెచ్చరిల్లుతున్నాయి. దళిత, గిరిజన, వెనుక బడిన తరగతులు, మహిళలు, మైనార్టీ తరగతుల సమస్యల పరిష్కారానికి  యువ ఉద్యోగులు, ఉపాధ్యాయుల మెడ మీద కత్తిలా వేలాడుతున్న సిపిఎస్ విధానాన్ని చర్చించాలి. పెట్టుబడిదారీ విధానాన్ని అమలు చేస్తున్న ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర పాలక పార్టీలు ఖజానాను సంపన్నులకు దోచిపెట్టడమేగాక అవినీతిని పెంచి పోషిస్తున్నాయి. ప్రపంచబ్యాంకు ఆదేశిత సంస్కరణలు, జలయజ్ఞం వగైరా అవినీతి అందరికీ తెలిసిందే! అవినీతి రహితంగా ప్రభుత్వ పాలన, పారదర్శకంగా నిర్ణయాలు, పంచాయతీలకు మున్సిపాలిటీలకు నిధులు వంటి అంశాలను ప్రత్యామ్నాయ కార్యక్రమం పేర్కొంది. రాజకీయ అవినీతిని అంతం చేయడం ప్రత్యామ్నాయ శక్తులకే సాధ్యం. ఎన్నికల సంస్కరణలు, ప్రధానంగా దామాషా ఎన్నికల విధానం నేటి అవసరం. మౌలికమైన భూమి సమస్య మొదలు విశ్వ వ్యాపితమైన పర్యావరణ అంశం వరకు అనేక విషయాలపై ప్రత్యామ్నాయ కార్యక్రమం పూర్తిగా సామాన్య పజల కోర్కెలను ప్రతిబింబించేదిగా వుండాలి. సంపన్నుల కొమ్ముకాసే చర్యల వల్ల కొద్దిమంది కోటీశ్వరులవుతున్నారు. కాబట్టి ఈ విధానాలకు ప్రత్యామ్నాయం రావాలి. అది ప్రత్యామ్నాయ రాజకీయ విధానాల ద్వారానే సాధ్యం.




# రైతాంగ సమస్యలపై స్పష్టత లేని పార్టీలు!

తొలిదశ ఎన్నికలు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. అయితే సమస్యలపై చర్చించాల్సిన నేతలు పరస్పర విమర్శలతో ప్రజలను మభ్య పెటటే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ప్రధానంగా దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యల విషయంలో అధికార బిజెపి, కాంగ్రెస్ తదితర పార్టీలు కప్పదాటు వ్యవహారంతో ఉన్నాయి. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిజెపి కూడా మసిపూసి మారేడుకాయ చేస్తోంది. పదేళ్ల బిజెపి పాలనలో ఉన్న సమస్యలను చర్చించకుండా సెంటిమెంట్ రాజకీయాలకు పాల్పడుతోంది. విపక్ష కాంగ్రెస్, ఇతర ప్రాంతీయ పార్టీలు కూడా దేశం కోసం స్పష్టమైన విధానాలో ముందుకు రావడం లేదు. ఎంతసేపు మోడీని విమర్శించడం తప్ప మరో ఎజెండా లేకుండా పోయింది. 75 ఏళ్ల స్వాతంత్ర్యం తరవాత కూడా మనం ఎక్కడ, ఎందుకు వెనకబడ్డామో చర్చించడం లేదు. కేవలం అధికారం కోసం తాయిలాలు ప్రకటించడం, ప్రజలను మభ్య పెట్టడం, డబ్బుల పందేరం చేయడం, నగదు బదలీ పథకాలను చేపట్టడం ద్వారా దేశ, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతోంది. దీని గురించి ఏ రాజకీయ నాయకుడికి కూడా చీమకుట్టి నట్లుగా లేదు. విద్య,వైద్యం అందని ద్రాక్షగా మారింది. ధరలు మోత మోగిస్తున్నాయి. ఇలాంటి సందర్భంలో సార్వత్రిక ఎన్నికల్లో చర్చ చేయడం లేదు. భారతీయ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయమే అత్యంత కీలకం. వ్యవసాయంలో ఎగుమతి,దిగుమతుల విధాన సరిగా లేదన్న వాదన ఉంది. ఇబ్బడిముబ్బడిగా దిగుమతులుకూడా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నాయి. దేశంలో పండుతున్న పంటలకు డిమాండ్ ఉన్నా సమగ్ర ఎగుమతుల విధానం లేకపోవడం..పంటలను సకాలంలో కొనుగోలు చేసేలా పటిష్ట విధానం నేటికీ లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కోతలు మొదలయ్యిన దగ్గర నుంచి అన్నదాతల కష్టాలు మొదలవుతున్నాయి. పంటలు రాగానే అమ్మడం కోసం రైతులు పడుతున్న యాతన అంతాఇంతా కాదు. మన దేశం నుంచి ఎగుమతి చేసే విధానం రావాలని, దేశాన్ని పంట కాలనీలుగా విభజించాలని, పంటల మార్పిడి విధానం పాటించాలని, జాతీయ అంశంగా వ్యవసాయాన్ని ముందుకు తసీఉకుని వెళ్లాలని నిపుణులు, మేధావులు సూచిస్తున్నారు. వ్యవసాయం, నీటి వినియోగంపై బాగా మాట్లాడుతున్న నేతలకు దీనిపై స్పష్టమైన విధానం లేకపోవడం వల్ల 75 ఏళ్ల స్వాతంత్ర్యంలో కూడా ఇంకా సాగునీటికి, విద్యుత్‌కు, పంటల ఉత్పత్తి, ఎగుమతులకు సంబంధించి సమస్యలు ఎదర్కోవాల్సి వస్తోంది. దేశంలో 70 వేల టీఎంసీల నీరు అందుబాటులో ఉంది. అయినా ముప్పావు నీళ్లు ఏటా సముద్రంలో కలిసి పోతున్నాయి. 40 కోట్ల ఎకరాలు సాగవుతున్నాయని అనుకున్నా.. ఇంకా 30 వేల టీఎంసీల నీరు మిగులు ఉంటుంది. ఈ విషయాలు ఎవరు చెప్పినా ప్రధాని మోదీ పట్టించు కోవడం లేదని అర్థం అవుతోంది. మీడియా వార్తలకు ప్రాధాన్యం లేకుండా పోయింది. సలహాలను తీసుకునే స్థితిలో మోడీ లేరు. బీజేపీ ఏకపక్ష..నిరంకుశ రాజకీయాల కారణంగా వ్యవసయా రంగం పురోగమించడం లేదన్నది ముమ్మాటికి నిజం. జాతీయ వ్యవసాయ విధానం అమలయితేనే .. రైతులు కష్టాల నుంచి గట్టెక్కుతారు. బీజేపీ ఇప్పటికే 'ఒకే దేశం.. ఒకే విధానం' పేరిట అడుగులు వేస్తోంది. అయితే ఒకే దేశంలో వ్యయసాయం మాత్రం ఒక్కలా లేదు. అనేక కష్టనష్టాలు ఉన్నాయి. ఇవేవీ చర్చించడం లేదు. బిజెపి విధానాలను వ్యతిరేకించే పార్టీలతో పాటు సమస్యలను ఎదుర్కొంటున్న రైతులను కూడా సమీకరించడం ద్వారా సమస్యలను ఎజెండగా చేయడంలో అందరూ విఫల అయ్యారు. రైతులను చైతన్యం చేయాలి. ఎగుమతిదిగుమతులపై స్పష్టమైన విధానం ప్రకటించాలి. సమాజంలో అట్టడుగున ఉన్న దళితులు, ఆదివాసీలు, బడుగు బలహీనవర్గాలవారు ఇతర కులాలతో పాటు సమానంగా అభివృద్ధి కావడం లక్ష్యంగా ముందుకు సాగాలి. ఇదంతా కూడా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పురోగమిస్తేనే సాధ్యం అవుతుంది. అది కేవలం వ్యవసాయాభివృద్ధి ద్వారా మాత్రమే సాకారం కాగలదు. అంటరాని తనం, కుల వివక్ష అంతం కావాలంటే గ్రామాలు ఆర్థికంగా బలపడాలి. ప్రతి ఒక్కరికి చేతినిండా పనిదొరకాలి.రాయితీలు కల్పించడం మాత్రమే పరిష్కారం కాదు. శ్రామికులకు, ఆరుగాలం కష్టపడ్డ అన్నదాతలకు శ్రమకు తగిన ప్రతిఫలం దక్కడం లేదు. వారి కష్టఫలితం వారికి దక్కితేనే జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. అదే విధంగా కార్మికు లకు కనీస వేతనం 18వేలు చెల్లించడం తోపాటు, కార్మిక చట్టాలను పటిష్టపర్చడం అవసరం.అప్పుడో ఇప్పుడో నష్ట పరిహారం లేదా సబ్సిడీ ఇవ్వడం కాకుండా పంట పండించడానికి చేసిన ఖర్చుకు 50 శాతం అదనంగా ధర రైతుకు చెల్లించేలా చట్టం చేయాలి. కౌలురైతులు, ఉద్యోగ,ఉపాధ్యాయ సమస్యలపట్ల ప్రత్యామ్నాయ కార్యక్రమం స్పష్టమైన డిమాండ్లు రూపొందించాలి. బిజెపి లాంటి రాజకీయ పార్టీ స్పష్టమైన విధానం ప్రకటించడంలో విఫలం అయ్యింది. ఇందుకు రైతుల ఆందోళనలే కారణంగా చెప్పుకోవాలి. సమస్యలపై స్పష్టమైన విధానం ప్రకటించకపోవడానికి మోడీ ఒంటెద్దు పోకడలే కారణం. విమర్శలను సహించడం లేదు. సలహాలు స్వీకరించడం లేదు. దీంతో దేశంలో ప్రధాన రంగాలు కుదేలవుతున్నాయి. ఈ అంశాలను చర్చించి ముందుకు వెళ్లే సాహసం మోడీ చేస్తారన్న గ్యారెంటీ కూడా  కనిపించడం లేదు. విపక్షాలు కూడా దేశం కోసం స్పష్టమైన విధానాలతో ముందుకు రావడం లేదు. ప్రజలను కదిలించగలిగే కార్యక్రమాలను వారు చేపట్టలేకపోతున్నారు. ఈ క్రమంలో ఈ ఎన్నికల్లో మరోమారు ప్రజలు ఓడిపోక తప్పదు.

(ఆధ్యాత్మిక చింతన)

## తనకోపమె తన శత్రువు!



కోపాన్ని మనసు నుంచి తొలగించుకొనేందుకు మనిషికి నిరంతర సాధన అవసరం. వసిష్ఠుడి మీద కోపంతో విశ్వామిత్రుడు ఘోర తపస్సు చేశాడు. పరమశివుడు ప్రత్యక్షం కాగా ధనుర్వేద రహస్యాలను బోధించమని కోరతాడు.  శివుడు అంగీకరించి అన్ని అస్త్ర విద్యలను సిద్ధింప జేస్తాడు.  ఆ అస్త్రాలను వసిష్ఠుడిపై ప్రయోగించగా ఆయన తన తపశ్శక్తితో వాటిని నిలువరిస్తాడు. క్షత్రియుడిగా ఉండి బ్రహ్మర్షిని జయించడం కష్టమని విశ్వామిత్రుడు తెలుసుకుంటాడు. బ్రహ్మర్షిగా మారడానికి దీర్ఘకాలం తపోదీక్ష వహిస్తాడు. బ్రహ్మ ప్రత్యక్షమై బ్రహ్మర్షిత్వాన్ని పొందావని చెప్పినా అతడిలో పూర్తిగా సంతోషం కలగదు. వసిష్ఠుడితో 'బ్రహ్మర్షీ!' అని పిలిపించుకోవాలని ఉందన్న కోరికను తెలియజేస్తాడు. వసిష్ఠుడు అలాగేనని పలుకుతాడు.  అయితే ఆయన పూర్తిగా క్రోధాన్ని విడిచిపెట్టాడో లేదో తెలుసుకోవాలనే ఉద్దేశంతో విశ్వామిత్రుడు తనవద్దకు వస్తేనే బ్రహ్మర్షీ అని పిలుస్తానని చెబుతాడు.  విశ్వామిత్రుడు వసిష్ఠుడి వద్దకు వెళ్లగా ఎందుకు వచ్చావంటూ ప్రశ్నించి దూరంగా పొమ్మంటాడు. ఆయన వెళ్లబోతుండగా మరలా రమ్మంటాడు.  ఇలా పదేపదే చేసినా విశ్వామిత్రుడి ముఖంలో ప్రశాంతత చెదరకపోయేసరికి నిజంగానే బ్రహ్మర్షివయ్యావంటూ అభినందిస్తాడు. పతన హేతువైన క్రోధాన్ని గెలిచి చూడు, నువ్వే విశ్వామిత్రుడివవుతావు. అందుకే మనలో ఉన్న క్రోధాన్ని జయిస్తే..ప్రపంచాన్ని జయించడమే కాదు..భగవంతుడినీ జయించవచ్చు.

# నిప్పుల కొలిమిలా రాష్ట్రం

మండుటెండలతో జనం బెంబేలు
అక్కడక్కడా జల్లులు కురిసినా తగ్గని వేడిమి
తెలంగాణలో భానుడు ఉగ్రరూపం దాలుస్తున్నాడు.

ఉదయం 8 గంటల నుంచే వేడి ఎక్కువవుతోంది. అక్కడక్కడా జల్లులు పడ్డా, అకాల వర్షాలతో తాత్కాలిక ఉపశమనం కలిగినా ఎండవేడిమి మాత్రం తగ్గడం లేదు. కొన్నిచోట్ల మబ్బులు పట్టినా వేడిమి తగ్గడం లేదు. రాష్ట్రంలో వడదెబ్బకు గురై పలువురు మృత్యువాత పడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం రామారావుపల్లిలో మట్కం గంగారాం (42), కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ లో పూదరి కనకయ్య (70), కుమురం భీం జిల్లా కౌటాల మండలం జనగాంలో వేలాది మధుకర్ (24), జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలో కావలి వెంకటమ్మ (60), ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం దస్నాపూర్ పంచాయతీ దస్నాపూర్ గూడలో కరాడే విష్ణు (45) వడదెబ్బకు గురై ప్రాణాలు కోల్పోయారు. అలాగే, మహబూబ్ నగర్ జిల్లా కోయిల్ కొండ మండలం నల్లవెల్లి గ్రామానికి చెందిన కావలి నీలకంఠం (32) పిడుగుపాటుతో మృతి చెందారు.  అన్ని జిల్లాల్లో 41 నుంచి 44 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 21న గద్వాల, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, వనపర్తి జిల్లాల్లో.. ఈ నెల 22న ఈ జిల్లాలతో పాటు హైదరాబాద్, కామారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, సిరిసిల్ల, పెద్దపల్లి, నిజామాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, కరీంనగర్, జగిత్యాల జిల్లాల్లో 40 డిగ్రీల లోపు ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉందని ఎల్లో అలర్ట్ జారీ చేసింది. 20, 21 తేదీల్లో పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అటు, ఏపీలోనూ వడగాల్పులు తీవ్ర రూపం దాలుస్తున్నాయి. సాధారణం కంటే 3 – 6 డిగ్రీల అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రానున్న 2 రోజుల్లో ఉష్ణోగ్రతలు, వడగాల్పులు మరింత తీవ్రం కానున్నాయి. అదే సమయంలో ద్రోణి ప్రభావంతో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. గురువారం అత్యధికంగా అల్లూరి జిల్లా ఎర్రంపేట, పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడల్లో 45.8 డిగ్రీల ఉష్ణోగ్రత రికా÷-దంల్గ÷ంది. శుక్రవారం 91 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 245 మండలాల్లో వడగాల్పులు వీయనున్నాయి. శనివారం 29 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 215 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశాలున్నాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఇకపోతే 6 జిల్లాల్లో రికార్డు స్థాయిలో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యధికంగా నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం, మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలాల్లో 45.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఏప్రిల్ నెలకు సంబంధించి గత పదేళ్లలో ఇదే అధిక ఉష్ణోగ్రత కావడం గమనార్హం. నల్గొండ, ఆదిలాబాద్ జిల్లాలను మినహాయిస్తే మిగిలిన జిల్లాల్లో ఏప్రిల్ నెలలో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు తాకడం కూడా ఇదే మొదటిసారి. అటు, 5 జిల్లాల్లో 44.9 డిగ్రీలు, 4 జిల్లాల్లో 44.8 డిగ్రీలు నమోదయ్యాయి. సగటున 2 నుంచి 4 డిగ్రీల




సెల్సియస్ మేర అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్న దృష్ట్యా ప్రజలు అల్లాడుతున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే మేలో పరిస్థితి ఏంటనే ఆందోళన వ్యక్తం అవుతోంది. గురువారం 6 జిల్లాల్లోని 17 మండలాల్లో వడగాలులు వీచాయి. సూర్యాపేట జిల్లా మఠంపల్లి, పాలకేడు, నూతన్ కల్, మునగాల, నల్గొండ జిల్లా అనుముల హాలియా, నాంపల్లి, తిరుమలగిరి (సాగర్), భద్రాద్రి జిల్లా సుజాతనగర్, కొత్తగూడెం, చంద్రుగొండ, వరంగల్ లోని ఖిల్లా వరంగల్, దుగ్గొండి, చెన్నారావుపేట, సిద్ధిపేట జిల్లాలోని ధూల్ మిట్ట, సిద్ధిపేట పట్టణం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చేర్యాల, రేగొండ మండలాల్లో వడగాలులు వీచాయి. వడగాలులు, అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. వృద్ధులు, చిన్నారులు అవసరమైతేనే బయటకు రావాలని రాష్ట్ర విపత్తు నిర్వహణ విభాగం హెచ్చరించింది. వడదెబ్బకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించింది. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ అత్యవసరం అయితేనే బయటకు రావాలని తెలిపింది.

# అలంఖాన్ గూడ లో అక్రమ మట్టి తవ్వకాలు

## జేసీబీ ని సీజ్ చేసిన రెవిన్యూ అధికారులు



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్పల్లి మండలంలోని మహాలింగాపురం రెవెన్యూ ల్యాండ్ అలంఖాన్ గూడ గ్రామ సరిహద్దులో గల సర్వే నెంబర్ 423 లో గల ఎర్ర మట్టిని ఇంటి నిర్మాణం కోసం అని చెప్పి అక్రమంగా నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ పునాది నిపడం కోసం అక్రమంగా తవ్వకాలు జరుపుతుండగా ఈ విషయం తెలుసు కున్న రెవెన్యూ సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి అక్రమంగా మట్టి తవ్వకం లో ఉపయోగిస్తున్న జెసిబి %టూ 35 +% 1462 గల వాహనం ను సీజ్ చేయడం జరిగింది.

**మండల తాసిల్దార్ వివరణ**

అలంఖాన్ గూడ గ్రామంలో అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్న విషయం తెలుసుకొని అక్రమ మట్టి తవ్వకంలో ఉపయోగిస్తున్న జెసిబి ని సీజ్ చేయడం జరిగింది ఇలాంటి అక్రమ తవ్వకాలకు ఎవరైనా సరే ఉపేక్షించేది లేదు అక్రమ తవ్వకాలకు పూనుకుంటే వారి పై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాము అని అన్నారు.



## వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వంగపల్లి

### పలువురు భక్తులను శాలువతో సత్కరించిన....వంగపల్లి

**క్రైమ్ మిర్రర్,ఆలేరు ప్రతినిధి::** యాదాద్రి భువనగిరి జిల్లా, వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం కైలాసపురం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆశ్రమం స్వామి ఆలయం డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి అర్చకులు ఆధ్వర్యంలో కైలాసపురంలో మంగళవారం చైత్ర పౌర్ణమి ప్రత్యేక పూజలు ముఖ్య అతిధిగ చిగుర్ల పెల్లి సత్యనయణ గుప్త ప్రముఖ వ్యాపారవేత్త సిద్దిపేట్ యూఎస్ఏ డాక్టర్ శ్యామ్ లేటి శేఖర్ సిద్దిపేట మా సాయిపేట జనార్దన్ రెడ్డి నారాయణపురం కాంగ్రెస్ సీనియర్ నాయకులు భారతమ్మ బిఆర్ఎస్ నాయకులు శీలం రాజిరెడ్డి సోమవారం జన శ్రీనివాస్ వసంత నంగునూరు మండల్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు జైన శ్రీనివాస్ సమాచార పరిరక్షణ కమిటీ కార్యదర్శి జోలిపర్తి ప్రకాష్ పాత సురేష్ దేవులపల్లి పోచయ్య మార్కండేయ భక్తులు చామకిష్టయ్య బిజెపి నాయకులు లెంకలపల్లి శ్రీనివాస్, బిజ్జాల విశ్వనాథం ఐవిఎఫ్ నాయకులు రఘునాథపురం ఈరోజు అన్నదాత చిగుళ్లపల్లి సత్యనారాయణ సిద్దిపేట వెంకట్ నరసయ్య కీర్తిశేషులు జ్ఞాపకార్థం చిగుళ్లపల్లి ధనలక్ష్మి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రజలు మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు : కార్పొరేటర్ బిక్షపతి చారి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గంలో ఉప్పల్, ఎల్బీనగర్ నియోజకవర్గ విశ్వబ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న మీర్ పెట్ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మల్కాజ్గిరి బిజెపి పార్లమెంటు అభ్యర్థి ఈటల రాజేందర్, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, బీసీ సంఘాల చైర్మన్ కుందారం గణేష్ చారి, విశ్వకర్మ ఓబిసి సెల్ చైర్మన్ పూసల బ్రహ్మచారి, విశ్వబ్రాహ్మణ రాష్ట్ర జిల్లా నాయకులు కుల బంధువులు పాల్గొన్నారు. ఈ సందర్భంగ కార్పొరేటర్ బిక్షపతి చారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారని ప్రతి ఒక్కరూ రాబోయే ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి బిజెపి ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని తెలియజేశారు. కార్యక్రమం అనంతరం ఈటెల రాజేందర్, కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి, రాష్ట్ర బిజెపి నాయకుడు శూర కర్ణ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నారోజు కుమార్ చారి, మహేశ్వరం నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం మహిళా సంఘం అధ్యక్షురాలు రేణుక, సిర్ల హిల్స్ కు చెందిన అనిల్, యువకులు మహిళలు బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది..

## నిషేధిత ప్లాస్టిక్ సంచులను ఉపయోగిస్తే కఠిన చర్యలు

### మున్సిపల్ కమిషనర్ ఎండీ యూసుఫ్



**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** మిర్యాలగూడ పట్టణంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ యూసుఫ్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం ఉల్లంఘించే దుకాణాలపై తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో సుమారు 30 కిలోల ప్లాస్టిక్ సంచులను స్వాధీనం చేసుకున్నారు. 120 మైక్రాన్ల కంటే తక్కువ సాంద్రత కలిగిన ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్ల నిషేధాన్ని యూసుఫ్ నొక్కిచెప్పారు మరియు పునరావృతమయ్యే నేరాలకు జరిమానాలు, చట్టపరమైన చర్యల గురించి హెచ్చరించాడు. సంచులు,గుడ్డ సంచులు వంటి పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించాలని కమిషనర్ దుకాణదారులను కోరారు.అదనంగా మామిడి పండ్లు నిల్వ చేసే మండిలను తనిఖీ చేశారు. కార్బైడ్ తో పక్వానికి తీసుకు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రకృతి పరంగా పండిన మామిడి పండ్లను విక్రాయించాలని కోరారు.ఆయన వెంట సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్ కిరణ్ తదితరులున్నారు.



## తుర్కపల్లిలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన....ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్య

**క్రైమ్ మిర్రర్, ఆలేరు ప్రతినిధి :-** యాదాద్రి భువనగిరి జిల్లా ,తుర్కపల్లి మండల కేంద్రంలో మంగళవారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హనుమాన్ ఆలయంలో జయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామికి అభిషేకం చేసి,అనంతరం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించి,వైభవంగా స్వామి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్,బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనను ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగిలో ఎస్హెచ్జీలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించిన స్వీప్ నోడల్ అధికారి, బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్చంద్ర




**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజలంతా తప్పనిసరిగా ఉపయోగించుకోవాల్సిన బాధ్యత ఉందని సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యూకేషన్ అండ్ ఎలక్ట్రోల్ పార్టిసిపేషన్(స్వీప్) నోడల్ అధికారి, బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్చంద్ర వెల్లడించారు. పార్లమెంట్ ఎలక్షన్%-%2024 స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఐ ఓటు ఫర్ స్యూర్ అనే థీమ్తో మంగళవారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కమ్యూనిటీహాల్లో ఎస్హెచ్జీ సభ్యులకు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలందరూ మీరు, మీ కుటుంబ సభ్యులు ఓటు వేయడం మాత్రమే కాకుండా మీ చుట్టు పక్కల వాళ్లు, కాలనీ వాళ్లు అందరూ ఓటు హక్కును వినియోగించుకునేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఓటింగ్ శాతాంను గతంలో కొంటే మెరుగ్గా అయ్యేట్లు చూడాలని, నూతన ఓటర్లను చైతన్యవంతం చేయలని, ప్రలోభాలకు గురి కాకుండా తెలియజేయాలన్నారు. అందరిచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ కమీషనర్ టి.ప్రవీణ్కుమార్రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్, ఏడిఎంసీ ఉమేష్, టీఎంసీ స్వామి, ఆర్పీఆలు, అధిక సంఖ్యలో ఎస్హెచ్జీ మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థులు హుషారుగా ఉండేందుకు అల్పహారం ఎంతగానో దోహదపడుతుంది

### ఉపాధ్యాయుడు,మరియు సామాజిక కార్యకర్త మర్పల్లి అశోక్




**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** ప్రాథమిక పాఠశాల కొండకల్ తాండలో చదువుకుంటున్న విద్యార్థులకు,మరియు అంగన్వాడిలో ఉండే పిల్లలకు ఈ విద్యాసంవత్సరం ప్రారంభం నుండి నేటి వరకు క్రమం తప్పకుండా కొండకల్ గ్రామ పంచాయతీ పరిధిలోగల ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం పిల్లలలో నీరసాన్ని తగ్గించి,చదువు, మరియు ఆటలపట్ల చురుకుగా,హుషారుగా ఉండేందుకు గాను రోజుకో వెరైటీ వంటకాలైనా టమాటాబాత్,వెజిటేబుల్ బిర్యాని, పులిహోర,ఉప్మా,కిచిడి, లాంటి అల్పాహారాన్ని స్నాక్స్ రూపంలో అందించి విద్యార్థులు క్రమంగా బడికి రావడానికి కృషి చేసినందుకు గాను ఈరోజు పాఠశాల చివరి పని దినమున పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్,మరియు ఉపాధ్యాయుడు మర్పల్లి అశోక్ ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు మర్పల్లి అశోక్ మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలు సమాజంలోని అవసరం గల వ్యక్తులకు గాని,విద్య సంస్థలకు గాని తమ వంతు కృషిగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా తమ దాతృత్వాన్ని చాటినట్లయితే అది సమాజానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, తద్వారా భవిష్యత్తులో నాణ్యమైనటువంటి మానవ వనరులను తయారు చేయుటకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఎంతగానో దోహదపడుతుందని, ఇలాంటి సామాజిక బాధ్యత కార్యక్రమాలను శంకర్పల్లి మండల పరిధిలో గల నిర్మాణ, మరియు నిర్మానేతల సంస్థలన్నీ చేపట్టాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,మరియు ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## రచ్చ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో జోరుగా చేరికలు....



**క్రైమ్ మిర్రర్, ఆలేరు ప్రతినిధి :-** యాదాద్రి భువనగిరి జిల్లా, గుట్ట మండలం ,మల్లాపురం గ్రామంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, జిల్లా కోశాధికారి కాదూరి అచ్చయ్య,మండల పార్టీ అధ్యక్షులు గుంటుపల్లి సత్యనారాయణ ఆద్వర్యంలో బిజెపి పార్టీలో జోరుగా చేరికలు జరిగాయి . మంగళవారం ఈ సందర్భంగా రచ్చ శ్రీనివాస్ బిజెపి పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కేంద్రంలో ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని, అధికారంలోకి తేవలసిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. బిజెపి పార్టీ బలోపేతానికి పార్టీ కార్యకర్తలు సైనికులు లాగా పనిచేయాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో వేముల మాధవ రెడ్డి 50 మంది కార్యకర్తలు, బి ఆర్ ఎస్ నుండీ బిజెపి లోకి చేరడం జరిగింది.వేముల దినేష్ రెడ్డి నరేంద్ర మోడీ పరి పాలన కు ఆకర్షితులై భారతీయ జనతా పార్టీ లో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కర్రె బీరు మల్లయ్య, గోపగాని ప్రసాద్,గుల్లని జాంగిర్,సీనియర్ నాయకుడు కంకల సిద్ధులు,మండల ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీకాంత్,మండల ఉపాధ్యక్షుడు అంకం ఉపేందర్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాజపేటలో ఊపందుకున్న బిఆర్ఎస్ ప్రచారం....

### బీరప్ప పండుగలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్....





క్రైమ్ మిర్రర్, ఆలేరు ప్రతినిధి :- యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేటలో ఊపందుకున్న బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం .భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ ప్రచారం లో భాగంగా దూదివెంకటాపురం లో బీరప్ప పండుగలో పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. అంతకుముందు జిల్లా పార్టీ ఆఫీసు లో కార్యకర్తలతో పాల్గొన్న బూడిద భిక్షమయ్య గౌడ్ మాజీ ఎమ్మెల్యే. మంగళవారం ఈ సందర్భంగా క్యామ మల్లేష్, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ లు మాట్లాడుతూ రైతులకు న్యాయం జరగాలంటే బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. తెలంగాణకు సుస్థిర పాలన అందించడం కేవలం కేసీఆర్ తోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, పి ఎ సి ఎస్ చైర్మన్లు , ఎంపీటీసీలు,జడ్పిటిసిలు గ్రామ సర్పంచులు, అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ అభినందన సభ

**రేసు సత్తి రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహరాజ్ పేట్ ప్రధానోపాధ్యాయులు శ్రీ సురేందర్ రెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభ**






**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** మంగళవారం రోజున రేసు సత్తి రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహరాజ్ పేట్ ప్రధానోపాధ్యాయులు శ్రీ %×%. సురేందర్ రెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్ని వారి భావి జీవితం ఆయు, ఆరోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్, సురేందర్ రెడ్డి పాఠశాలకు, మండలానికి చేసిన సేవలు కొనియాడారు. జడ్ పి హెచ్ ఎస్ మరియు ఎం పి పి ఎస్ ప్రధానోపాధ్యాయులు బాలరాజ్, ఎండి. తాహెర్ అలీ, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, జడ్ పి హెచ్ ఎస్ పర్వేద ప్రధానోపాధ్యాయులు డి.సిద్దేశ్వర్, ఉపాధ్యాయ బృందం సురేందర్ రెడ్డి నీ ఘనంగా పూలమాలల తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టి యు టి ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు డి. మల్లా రెడ్డి, టి యు టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. రఘునందన్ రెడ్డి, టి టి సి రాష్ట్ర అధ్యక్షులు పి. ఆశీర్వాదం పాల్గొని ఉద్యోగ విరమణ ఉద్యోగి జీవితంలో సాదరణమని ,39 సంవత్సరాల సుదీర్ఘ ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో మంది పేద విద్యార్థుల ఉన్నత స్థాయికి తీసుకు వచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ జి హెచ్ ఎం ఎ బాధ్యులు గిరిధర్,కృష్ణయ్య , వెంకటయ్య ,ఏస్ , జయసింహ రెడ్డి, పి అర్ టి యు బాధ్యులు గోవర్ధన్ యాదవ్,%ూ%. మహేందర్ రెడ్డి ,టి యు టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు దేవిడ్ ,టి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు అశోక్ , శంకర్ పల్లి పి ఆర్ టి యు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్, రాములు, టి యు టి ఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ.సుదర్శన్, వి. శ్రీనివాస్ చారి, ఎస్ టి యు ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, తపస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జంగయ్య, శ్రీను, టి ఎస్ యు టి ఎఫ్ ప్రధాన కార్యదర్శి కె.కృష్ణ, టి ఎస్ సి పి ఎస్ యు ప్రధాన కార్యదర్శి సంజీవ్ కుమార్, జడ్ పి హెచ్ ఎస్,పి ఎస్ మహారాజ్ పేట్ ఉపాధ్యాయులు సరిత, సంగీత, పుష్పాలత, రాజేందర్ రెడ్డి, అశోక్, సుమతి లత, కృష్ణ, రియాజ్, రవీందర్ రెడ్డి, జడ్ పి హెచ్ ఎస్ పర్వేద పాఠశాల ఉపాధ్యాయులు, శ్రీధర్ రెడ్డి, రాజు,రాజేందర్, కవిత,కాంచన లక్ష్మీ, పల్లవి,ధనలక్ష్మి, దేవేందర్ రెడ్డి, మొగులయ్య,ఎం. వెంకటేశ్వర్ రావు, బాలాజీ, మండలంలోని వివిధ పాటశాలల, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నవజ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం





**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. నవజ్యోతి యోజన సంఘం ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయంలో హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. నవజ్యోతి సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేనుగోపాల్, రంగమని, రత్నమాల తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యమ్మ పార్థివ దేహం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరి శంకర్ గౌడ్



**క్రైమ్ మిర్రర్, ఆలేరు ప్రతినిధి :-** ఆలేరు నియోజకవర్గం, బోమ్మలరామరాం మండలం, చీకటి మామిడి గ్రామంలో ఆత్మీయ బంధువులు, నాయకులు రంగా రామా గౌడ్ , రంగా శ్రీనివాస్ గౌడ్ , రంగా పాండు గౌడ్ మాతృమూర్తి భాగ్యమ్మ పరమపదించడం జరిగింది. మంగళవారం వారి మృతిపట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసి, ఆమె పార్థివ దేహానికి నాయకులతో కలిసి, పూలమాలు వేసి నివాలర్పించిన బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ .వారితో పాటు చీకటిమామిడి మాజీ సర్పంచ్ మచ్చ శ్రీనివాస్ గౌడ్ , నాయకులు గొడుగు చంద్రమౌళి ముదిరాజ్ , తిరుమని నాగరాజు గౌడ్ ,రాగుల బాలరామ్ ముదిరాజ్ , కట్టా శ్రీకాంత్ గౌడ్ , గులారి నర్సింహ్మా తదితరలు ఉన్నారు.

## రాంరెడ్డి పల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఖాళీ



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం రాంరెడ్డిపల్లి గ్రామం నుండి నర్సింలు యాదవ్ అడ్వకేట్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుండి మంగళవారం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీని నమ్ముకుని వచ్చిన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూస్తానని గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసి ప్రతి గ్రామంలో ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు కార్యకర్తలకు అందే విధంగా చూస్తానని వారు తెలిపారు. బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో కటికల ఈశ్వరయ్య వార్డ్ నెంబర్ కుమ్మరి నర్సింలు,జంగం భూషణయ్య,కుమ్మరి మల్లేష్, కుమ్మరి మొగులయ్య, వీరితోపాటు 20 మంది టబిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి, రామ్ రెడ్డి పల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు కుల్కచర్లలో జరగబోయే కార్నర్ మీటింగ్ విజయవంతం చేద్దాం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** నేడు చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కుల్కచర్ల మండలానికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ఇద్దరు కుల్కచర్లలో జరిగే కార్నర్ మీటింగ్ లో పాల్గొంటారని కుల్కచర్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిఎస్ ఆంజనేయులు డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి తెలిపారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రతి కార్యకర్త ప్రచారం చేయాలని వారు సూచించారు.కాబట్టి ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సాయంత్రం 4.00 గంటలకు కుల్కచర్ల పెద్ద గేటుకు అంబేద్కర్ చౌరస్తాకు చేరుకోవాలని,ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండల నాయకులు మాజీ సర్పంచ్లు మాజీ ఎంపిటిసిలు అందరూ ఈ కార్యక్రమానికి రావాలని డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి,మండల అధ్యక్షులు ఆంజనేయులు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిఎ సిఎస్ చైర్మన్ కనకం.మొగలయ్య కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు కుమ్మరి స్వామి, కుల్కచర్ల ఎంపీటీసీ ఆనందం,రామ్ రెడ్డి, వెంకటేష్,ఎల్లన్న,భరత్, కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్4 సహాయోగ్ ఆధ్వర్యంలో హనుమాన్ జన్మదినోత్సవాలు



**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో హానుమాన్ జన్మదినోత్సోవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. వీఆర్4 సహాయోగ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రజలందరికి శుభాభివందనలు తెలుపుతూ కార్యక్రమాన్ని నిర్వహించారు. సెక్రటేరియట్ కాలనీలోని ప్రతిభా స్కూల్ వద్ద గల చలివేంద్రం పక్కన రాచ్చా శ్రీనాథ్ ఆర్థిక సహకారంతో చల్లని చిక్కటి మజ్జిగతో పాటు రమ్యాశివల కూతురు అక్షర జన్య ఆర్థిక సహాయంతో హల్దిరామ్ కట్టామీటా ప్యాకెట్లు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్‌రావు, ట్రస్ట్ కోశాధికారి దిలీప్ కక్కడ్, సభ్యులు ఆలస్యం నవీన్‌కుమార్, ఉపేందర్నాథ్‌రెడ్డి, రచ్చా శ్రీనాథ్, సంఘం సేవకుడు శివరామకృష్ణ, ప్రజలు పాల్గొన్నారు.

## మణికొండ నుంచి కాసాని నామినేషన్‌కు తరలిన బీఆర్ఎస్ నాయకులు



గండిపేట్(క్రైం మిర్రర్): చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఇప్పటికే ఖాయమైందని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ రాజేంద్రనగర్‌లో నామినేషన్ దాఖలు చేయడానికి భారీ ర్యాలీగా తరలివెళ్లారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతు తెలిపారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ మంత్రి కేటిఆర్, సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, కాలే యాదయ్యలను కలిశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బి.శ్రీరాములు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## చేవెళ్ల గడ్డపై కాసాని జ్ఞానేశ్వర్ విజయం ఖాయం

### నార్సింగి మున్సిపల్ చైర్మన్ రేఖయాదగిరి

గండిపేట్(క్రైం మిర్రర్): చేవెళ్ల గడ్డపై బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపును ఎవరు ఆపలేరని నార్సింగి మున్సిపల్ చైర్మన్ రేఖయాదగిరి అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ ర్యాలీలో భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేఖయాదగిరి మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలమైన శక్తిగా ఉందన్నారు. బీఆర్ఎస్ జెండా చేవెళ్ల గడ్డంపై ఎగరవేయడం ఖాయమన్నారు. అన్ని వర్గాల ప్రజల మద్దతు బీఆర్ఎస్‌కే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగేష్‌యాదవ్, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, విష్ణువర్ధన్, బక్కని సాయి, సంతోష్, కృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టం చదివినప్పుడే ఉత్తమ ఫలితాలు లభిస్తాయి

**మణికొండ మండల పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడుల మంగ్యా నాయక్**




గండిపేట్(క్రైం మిర్రర్): విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంగా చదువుకున్నప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని మణికొండ మండల పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడుల మంగ్యా నాయక్ అన్నారు. పాఠశాలలో 2023%-%24 విద్యా సంవత్సరానికి గాను ఉత్తమ ఫలితాలు సాధించిన 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు పేదింటి విద్యార్థులు విద్యలో ప్రతిభచాటడంతో వారికి ప్రొగ్రెస్ కార్డ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలన్నారు. ఉన్నత చవులుకై ఏ విధమైనటువంటి మెలకువలు నేర్పించాలి, ఉన్నతమైన విద్యను అందించే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేస్తున్నారన్నారు. టీచ్ ఫర్ ఇండియా ఎన్‌జీవో సంస్థ ప్రపతి రెండు సంవత్సరాలకు పాఠశాలకు ముగ్గురు ఉపాధ్యాయులను కేటాయించి విద్యార్థులకు బోధన కల్పిస్తున్నారన్నారు. ఇందుకు గాను రెండు సంవత్సరాలు కాలం ముగియడంతో ఎన్‌జీవో బోధనకులు వర్షారాణి, అనుర్యాధ, ప్రేమ్‌కుమార్‌లను పాఠశాల తరపున ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. 2024%-%25 విద్యా సంవత్సరానికి గాను మణికొండ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులను విద్యాశాఖ మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జిల్లా స్కూల్ ఆఫీసర్(ఎస్‌వో) మహ్మద్ నజీర్, మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసం పార్టులు

## ఇప్పుడు రెండో పార్ట్ మొదలయ్యిందన్న కెటిఆర్




రంగారెడ్డి, (క్రైమ్ మిర్రర్): అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మోసం పార్ట్-1 నడిచింది.. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసం పార్ట్-2 సీక్వెల్ నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పంద్రాగస్టులోగా రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మోసానికి యత్నిస్తుందని ఆయన తెలిపారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. తెలంగాణలో 17 ఎంపీ స్థానాలకు గానూ 12 స్థానాల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయేకు 220 సీట్లు, యూపీఏ 150 సీట్లు దాటే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీకి 12 సీట్లు కట్టబెడితే.. అటు ఎన్డీఏ, ఇటు యూపీఏ ఇద్దరూ కేసీఆర్ వద్దకు వచ్చి దండం పెడుతారు. తెలంగాణకు ఏం కావాలంటే అది చేస్తాం.. మాకు మద్దతివ్వండి అనే పరిస్థితి వస్తుంది. కాబట్టి ఈ ఎన్నికల్లో గులాబీ శ్రేణులు గట్టిగా పోరాడి మెజార్టీ స్థానాల్లో గెలిచే ప్రయత్నం చేయాలని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రంజిత్ రెడ్డి ఎంపీగా, పట్నం మహేందర్ రెడ్డి మంత్రిగా పదవులు అనుభవించిన వారు తల్లి లాంటి పార్టీకి మోసం చేశారు. ఈ ఎన్నికల్లో రంజిత్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది. అధికారం పోగానే పార్టీ నుంచి పిరికిపందల్లా జారుకున్నారు. 93 కులాలను ఐక్యం చేసిన బాహుబలి కాసాని జ్ఞానేశ్వర్. ఒక బలమైన నాయకుడు బలహీన వర్గాలకు గొంతుకై నిలబడ్డాడు. అలాంటి కాసానిని గెలిపించాలి. బలహీన వర్గాలకు రాజ్యాధికారం కావాలంటే కాసానిని గెలిపించి బీసీల సత్తా చూపించాలని కేటీఆర్ అన్నారు. అరచేతిలో వైకుంఠం చూపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను ప్రజలకు గుర్తు చేయాలి. రుణమాఫీ, రైతుబంధు వంటి అంశాలను గుర్తు చేయాలి. అసెంబ్లీ ఎన్నికల్లో అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మోసం పార్ట్-1 నడిచింది.. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసం పార్ట్-2 సీక్వెల్ నడుస్తోంది. రైతు రుణమాఫీ పంద్రాగస్టు లోపు చేస్తామంటున్నారు. మళ్లీ మోసపోదామా..? ఒకసారి మోసపోయింది చాలదా..? ఒక్కసారి మోసపోతే మోసం చేసినోనిది తప్పు అయితది. రెండోసారి మోసపోతే ఎవడైతే నమ్మిండో వారిది తప్పు అయితదని కేటీఆర్ పేర్కొన్నారు.

## మాది ప్యాకేజీ పార్టీ కాదు..ప్రజాస్వామ్య పార్టీ

### ఇండియా కూటమి అభ్యర్థి అప్పనర్సకే ఓటేయాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రచారం

రంపచోడవరం, (క్రైమ్ మిర్రర్): ప్యాకేజీ పార్టీ కాదు-సిపిఎం ప్రజాస్వామ్య పార్టీ అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. గిరిజన ప్రాంత పరిరక్షణ, అభివృద్ధి కోసం ఇండియా కూటమి బలపరిచిన అరకు పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి పాచిపెంట.అప్పలనర్సకి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నేతలు పిలుపునిచ్చారు. మంగళవారం డుంబ్రిగుడ మండలం పోతంగి పంచాయతీ పెద్దపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ? ప్యాకేజీ పార్టీ సిపిఎం కాదని ప్రజాస్వామ్య పార్టీ అని అన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ విప్లవ పార్టీ ఎర్రజెండా పార్టీ అని చెప్పారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్.పోతురాజు, టి.సూర్యనారాయణ మాట్లాడుతూ ? కోసంగినుండి పెద్దపాడు వరకు సుమారు 8 గ్రామాలు నిరుపయోగంగా ఉన్నాయన్నారు. రోడ్డు పనులు ఆగిపోయాయని చెప్పారు. చాపరాయి మిద్దగా బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేసి 8 గ్రామ ప్రజలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొర్ర.భాస్కరావు, కొర్ర.దివ్య పాంగి.ఇంద్ర, వంతల.సుబ్బారావు, కొర్ర.నాయుడు, యేడబోయి.తౌడన్న, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో తేలికపాటి వర్షాలు

### వడాలులు కూడా వీచే అవకాశం

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): తెలంగాణలో రాగల రెండురోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అలాగే, బుధవారం నుంచి వడగాలులు వీస్తాయని హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. మంగళవారం నుంచి గురువారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే సూచనలున్నాయని తెలిపింది. గడిచిన 24గంటల్లో కుమ్రంభీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, కామారెడ్డి, నిజామాబాద్, సంగారెడ్డి తదితర ప్రాంతాల్లో మోస్తరు వర్షాపాతం నమోదైంది. బుధవారం నుంచి శుక్రవారం వరకు కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీస్తాయని పేర్కొంది.

## మానేరు వాగుపై వంతెన నిర్మాణంలో లోపాలు

### ఈదురుగాలులకే కూలిన వంతెన

### అర్థరాత్రి కూలడంతో తప్పిన ముప్పు



పెద్దపల్లి, (క్రైమ్ మిర్రర్): పెద్దపల్లి జిల్లాలో మానేరు వాగుపై నిర్మాణంలోని వంతెన కూలిపోయింది. ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామం వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జ్ సోమవారం అర్ధరాత్రి ఒక్కసారిగా కూలిపోయింది. అయితే, ఈదురు గాలుల బీభత్సానికే వంతెన కుప్పకూలినట్లు స్థానికులు చెబుతున్నారు. కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షానికి బ్రిడ్జ్ పిల్లర్లు కుంగిపోయాయి. దీనికి తోడు రాత్రి ఈదురు గాలుల ప్రభావంతో బ్రిడ్జిపై ఉన్న గైడర్లు కింద పడిపోయాయి. నాసిరకమైన పనులు జరుగుతుండటంతోనే బ్రిడ్జ్ కూలిపోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పెద్దపల్లి జిల్లా ఓడేడు నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా గర్మిళ్లపల్లి మధ్య దూరం తగ్గించేందుకు వాగుపై ఈ వంతెన నిర్మిస్తున్నారు. 2016లో ఆగస్టులో రూ.49 కోట్లతో వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పనులు ప్రారంభం కాగా.. మధ్యలో గుత్తేదారులు మారడం, నిధుల లేకపోవడం వంటి కారణాలతో బ్రిడ్జ్ నిర్మాణం ఆలస్యమవుతూ వస్తోంది. ఈ క్రమంలో తొమ్మిదేళ్లు గడిచినా బ్రిడ్జ్ నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. ఇప్పటివరకూ 50 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయి. ప్రస్తుతం అక్కడ ఏర్పాటు చేసిన తాత్కాలిక మార్గంలో స్థానికులు రాకపోకలు సాగిస్తున్నారు. అర్థరాత్రి సమయంలో వంతెన కూలడంతో పెను ప్రమాదం తప్పింది. వంతెన కూలడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు అక్కడికి చేరుకుని ఆ వైపు రాకపోకలు నియంత్రించారు. పగటివేళ వంతెన కూలుంటే ప్రాణ నష్టం జరిగి ఉండేదని స్థానికులు అంటున్నారు. ఈ క్రమంలో వంతెన నాణ్యతపై విమర్శలు వస్తున్నాయి. పిల్లర్లు, గట్టర్లకు మధ్య బ్యాలెన్సింగ్ కోసం పెట్టిన చెక్కలు చెదలు పట్టడంతో గట్టర్లు ఓ వైపు వంగినట్లు తెలుస్తోంది. చాలా రోజులుగా నిర్మాణ పనులు చేపట్టకపోవడం వల్ల బ్యాలెన్స్ తప్పి వంతెన కూలింది.

## ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థిగా రామసహాయం

### రఘురాం రెడ్డి నామినేషన్ దాఖలు

### అధికారికంగా ప్రకటించకపోవడంతో సర్వత్రా చర్చ



ఖమ్మం, (క్రైమ్ మిర్రర్): ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థిగా రామసహాయం రఘురాం రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి రఘురాం రెడ్డి నామినేషన్ పత్రాలను అందజేశారు. అయితే ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థిని ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ రఘురాం రెడ్డి ఆ పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేయడం చర్చనీయాంశమైంది. నామినేషన్ దాఖలు చేసిన రఘురాం రెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వియ్యంకుడు. అయితే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు చెక్ పెట్టేందుకు మంత్రి పొంగులేటి మైండ్ గేమ్ పాలిటిక్స్ చేస్తున్నారని నిపుణులు పేర్కొంటున్నారు. తన భార్య నందిని కాకుంటే రాయల నాగేశ్వరరావుకు టికెట్ ఇవ్వాలని భట్టి డిమాండ్ చేసినట్లు సమాచారం. తన తమ్ముడు పొంగులేటి ప్రసాద్ రెడ్డికి టికెట్ ఇవ్వకుంటే రఘురాం రెడ్డికి ఇవ్వాలని మంత్రి పొంగులేటి కాంగ్రెస్ చీఫ్ వద్ద డిమాండ్ చేసినట్లు సమాచారం.ఈ ఒక్క సీటుతో మంత్రి పొంగులేటి సీఎం రేవంత్‌రెడ్డికి చెక్ పెట్టారని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఈ సీటు విషయంలో మొదటి నుంచి ఎంతో పట్టుదలతో ఉన్న పొంగులేటి చివరికి తన పంతం నెగ్గించుకున్నారనే చర్చ జరుగుతోంది. పొంగులేటి కుటుంబసభ్యులకు టికెట్ రాకుండా అడ్డుకోవడానికి సీఎం రేవంత్‌రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎంతగానో ప్రయత్నించినట్టు పార్టీ అంతర్గత వర్గాల సమాచారం. అయినప్పటికీ వాళ్లందరి అభిప్రాయాన్ని కాదని అధిష్ఠానం పొంగులేటి వియ్యంకుడికి టికెట్ ఇవ్వడం రాష్ట్ర పార్టీలో సీఎం రేవంత్‌రెడ్డి ఏకఛత్రాధిపత్యానికి చెక్ పెట్టడమేనని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ పరిణామం సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయ భవిష్యత్‌కు ఓ హెచ్చరిక లాంటిదనే చర్చ జోరుగా జరుగుతున్నది.



## రావిర్యాల లో వైభవంగా హనుమాన్ జయంతి

### హనుమాన్ శోభాయాత్ర లో ఉత్సహంగా పాల్గొన్న యువకులు,గ్రామ ప్రజలు

మహేశ్వరం ప్రతినిధి(క్రైమ్ మిర్రర్): మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీలో శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు, మంగళవారం ఉదయం హనుమాన్ మహరాజ్ కి అభిషేకం,ఆకుపూజ, ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీ హనుమాన్ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు అనంతరం శ్రీ సత్యనారాయణ వ్రతం జరిపించారు ఈ కార్యక్రమంలో దంపతులు వ్రత కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు అందజేశారు, అనంతరం శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వాహకులు అన్నదాన కార్యజరమాన్ని నిర్వహించారు,సాయంత్రం శ్రీ హనుమాన్ విగ్రహాన్ని అలంకరించి హనుమాన్ దేవాలయం నుండి గ్రామ పురవీధుల్లో శోభా యాత్రగా బయలుదేరి తిరిగి హనుమాన్ దేవాలయం వద్దకు చేరుకున్నారు. హనుమాన్ శోభా యాత్రలో గ్రామంలోని యువకులు ,చిన్నలు పెద్దలు తారతమ్య భేదం లేకుండా భజన పాటలు ,కోలాటం పాటలతో అడుగులు వేస్తూ శోభా యాత్రను కొనసాగించారు ,ఈ యాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు అధిభట్ల పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు,శోభా యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఆలయ కమిటీ సభ్యులు.



## 100 రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం మీద తీవ్ర వ్యతిరేకత

### 6 గ్యారంటీల్లో హామీల అమలులో విఫలమైంది

### అర్హులైన రైతులందరికీ రైతు బంధు ఎక్కడ?

### ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్(క్రైమ్ మిర్రర్): 100 రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం మీద తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని, డిసెంబర్ 9 తేదీన 6 గ్యారంటీల్లో 13 హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి.ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు రైతు బంధు ఆపిన ఘనులు వీళ్ళే అని ఆయన అన్నారు. రుణమాఫీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. అర్హులైన రైతులందరికీ రైతు బంధు వచ్చిందని నిరూపిస్తే.. మా ఎంపీ అభ్యర్థిని ఎన్నికల బరి నుంచి తప్పిస్తా అని జగదీష్ రెడ్డి అన్నారు. జిల్లా నుంచి ఇద్దరు మంత్రులు ఉంది.. 2 లక్షల ఎకరాలు ఎండినందుక ఓటు వేయాలా..? అని ఆయన ప్రశ్నించారు. మిల్లర్ల నుంచి డబ్బులు వసూలు చేయటంతోనే.. తక్కువ ధరకు ధాన్యం అమ్మల్సిన దుస్థితి అని, ఫ్లోరైడ్ పీడిత జిల్లాను ధాన్యాగారం గా మార్చిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. నాగార్జునసాగర్ డ్యాం మీదకు వెళ్లే ధైర్యం ఉందా అని జగదీష్ రెడ్డి వ్యాఖ్యానించారు. టెయిల్ పాండ్ నుంచి నీరు పోతుంటే ఇద్దరు మంత్రులకు సోయి లేదని, ఇరిగేషన్ మంత్రికి.. సెక్రటరీ కేంద్రానికి లేఖ రాసింది నిజం కాదా.? అని ఆయన మండిపడ్డారు. కేసీఆర్‌కు మాత్రమే ఓటు అడిగే హక్కు ఉంది. పదవుల కోసం నోరు ముసుకున్న నాయకులు కాంగ్రెస్ వాళ్లు. కాంగ్రెస్ వాళ్లను తన్ని తరిమేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సాగర్ నీళ్లను దోచుకు పోతుంటే మంత్రులు టైంపాస్ చేస్తున్నారని విమర్శించారు. సాగర్ డ్యామ్ మీదకు పోయే దమ్ము వీళ్లకు లేదు. రేపు సీఎం రేవంత్ రెడ్డి జిల్లాకు వచ్చి వీటి అన్నిటిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## బలరాం నాయక్‌కి మావోయిస్టులు సహకరించాలి

### తుమ్మల నాగేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు

భద్రాచలం(క్రైమ్ మిర్రర్): మహబూబాద్ పార్లమెంటు నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ కి మావోయిస్టులు కూడా సహకరించి గెలిపించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరావు సంచల కామెంట్ చేశారు. భద్రాచలంలో కాంగ్రెస్ విజయాన్ని కాంక్షిస్తూ కార్యకర్తల సమావేశంలో తుమ్మల మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ భద్రాచలంలో అనేక అభివృద్ధి పనులు చేశామని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో మావోయిస్టులు చంపుతామని బెదిరించినప్పటికీ అభివృద్ధి పనులు చేశామని తుమ్మల నాగేశ్వర చెప్పారు. ప్రాణాలకు లెక్క చేయకుండా పరిపాలన అందించామన్నారు. ఎప్పుడూ కూడా అభివృద్ధిని ఆపలేదని పేర్కొన్నారు. భద్రాచలంలో కమ్యూనిస్టులు గెలుపొందిన సమయంలో కూడా అభివృద్ధిని ఆపకుండా చేశామన్నారు. ప్రజల కోసం పాటుపడే కాంగ్రెస్ పార్టీని గెలిపించేది కోసం మావోయిస్టు బలరాం నాయక్ కి మద్దతు ఇవ్వాలని తుమ్మల నాగేశ్వర కోరారు.

## రైతులను నమ్మించి మోసం చేశారు

### మండిపడ్డ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి వినోద్



కరీంనగర్, (క్రైమ్ మిర్రర్): కాంగ్రెస్ పార్టీ పాలనపై కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ఫైర్ అయ్యారు. మార్పు తెస్తాం.. అందరిని ఉద్ధరిస్తాం.. రైతు రాజ్యం తెస్తాం..రైతుల బాధలు తీరుస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు వట్టి నీటిమూటలుగా మారిపోతున్నాయని అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం ముంజంపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మద్దతు ధరకు ధాన్యం కొనడంతో పాటు క్వింటాలుకు రూ.500ల బోనస్ ఇస్తామన్నారు. బోనస్ పైసలు దేవుడెరుగు ఉన్న ధాన్యమే కొంటలేరని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో గోనె సంచులు అందుబాటులో లేవని, ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామని ఇప్పుడు ఆగస్టు 15లోగా చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్ల మీద ఒట్లు వేస్తున్నారని విమర్శించారు. యాసంగి పంటలకు సాగునీళ్లు ఇవ్వకపోవడంతో పంటలు ఎండి కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ళకు వేగవంతంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణా రావు, జెడ్పీటీసీ శేఖర్ గౌడ్, తదితరులు ఉన్నారు.



## లోక్ సభ ఎన్నికల ప్రచారంలో బడంగ్పేట్ మేయర్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని 20వ డివిజన్ భీమిడి కాలనీ, శ్రీ లక్ష్మి ఎంక్లేవ్ లో లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ళ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా. గడ్డం రంజిత్ రెడ్డి కి మద్దతుగా కాలనీ వాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ చేవెళ్ళ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి అని అందుకోసం ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ విజయం కోసం పని చేస్తున్నారని అలాగే కాలనీ వాసులు కూడా ఓటింగ్ లో పాల్గొని అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకోసం కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, భీమిడి చంద్ర పాల్ రెడ్డి, సామ భాస్కర్ రెడ్డి, కొవ్వూరి రాకేష్, ఆనంద్ రెడ్డి, గిరి ముదిరాజ్, ఎల్లేశ్ కాలనీవాసులు తదితరులు.

## ఆర్టీసీ బస్ స్టేషన్లలో అధిక ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు

### ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పురుషోత్తం



**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** ఆర్టీసీ బస్ స్టేషన్ లలో అధిక ధరలకు శీతల పానీయాలు,తాగు నీటి బాటిల్లు విక్రయించే వ్యాపారులపై క్రిమినల్ కేసులు పెడ్తామని ఆర్టీసి హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పురుషోత్తం హెచ్చరించారు. మంగళవారం మిర్యాలగూడ డిపో తనిఖీ కోసం వచ్చిన ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. వందలాది మంది ప్రయాణికుల నుండి అధిక ధరలపై కూల్ డ్రింక్స్,వాటర్ బాటిల్స్ అమ్ముతున్నారని ఫిర్యాదులు వచ్చాయని ఎండి సజ్జనార్ జూం కాన్ఫరెన్స్ లో పేర్కొన్నారని వారి ఆదేశాలమేరకు బస్ స్టేషన్ ఆవరణలోని వ్యాపారులు ప్రయాణికులకు ఎమ్మార్పి కాకుండా అధిక ధరలకు విక్రయించి ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు. అదేవిధంగా మహాలక్ష్మి పథకం కింద గత నెల వరకు 47 లక్షల మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించగా నేడు 55లక్షలకు చేరారని ఆయన అన్నారు.

**ఆర్టీసీని అగ్రస్థానంలో నిలపాలి**

తొలుత మిర్యాలగూడ ఆర్టీసీ డిపో, బస్ స్టేషన్ తనిఖీ అనంతరం డిపోలో మార్చి నెలలో అత్యధిక ఆదాయం సాధించిన కండక్టర్లు, కెఎంపీఎల్ సాధించిన డ్రైవర్లు 20 మందిని ఈడి పురుషోత్తం ఘనంగా శాలువాలతో సన్మానించి క్యాష్ అవార్డు అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ లక్షే లక్ష్యం కింద నల్లగొండ రీజియన్ లో రూ.8లక్షలు సాధించాలని కోరారు. కార్మికులు, ఉద్యోగులు, అధికారులు సమన్వయంతో పని చేసి ఆర్టీసీ ని అగ్రస్థానంలో నిలపాలని కోరారు. సమావేశంలో నల్లగొండ రీజినల్ మేనేజర్ శ్రీదేవి, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్)మాధవి, స్థానిక డిఎం బి. పాల్, అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ భారతిబాయి, ఎంఎఫ్ పి.యాదగిరిలున్నారు.అనంతరం డిపోలో మొక్కలు నాటారు.

## యువకుడి దారుణ హత్య





**జగిత్యాలజిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మల్యాల మండలం రాజారాం గ్రామ శివారు ఎస్సారెస్పీ కెనాల్ గేట్ల వద్ద మంగళవారం ఉదయం అనుమానస్పద స్థితిలో యువకుని మృతదేహం లభ్యమైంది. అయితే మృతుడు జగిత్యాల పట్టణం కృష్ణా నగర్ కు చెందిన ముస్కు మహిపాల్ రెడ్డి (34) మృతదేహంగా గుర్తించిన పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలంలో రక్తపు మరకలు,మృతదేహాన్ని కాల్చిన ఆనవాళ్లను పరిశీలించిన పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. భార్య జమున ఇచ్చిన ఫిర్యాదు మేరకు మల్యాల పోలీసులు కేసి నమోదు చేసుకుని, మృత దేహాన్నిపోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించి విచారణ చేపట్టారు. ఇదిలా ఉండగా మహిపాల్ దినసరి కూలీగా చికెన్ సెంటర్లలో పనిచేస్తుండేవాడని కుటుంబ సభ్యుల ద్వారా తెలిసింది. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియరాలేదు.

# తల్లిపాలుతాగి రొమ్ము గుద్దిన రంజిత్‌రెడ్డి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డిలకు గుణపాఠం నేర్పాలి

### కష్టకాలంలో పార్టీని వీడిన వారికి పుట్టగతులు ఉండవు.

### బలహీన వర్గాల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుందాం.


### తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు.





**గండిపేట్(క్రైం మిర్రర్):** తల్లిపాలు తాగి రొమ్ము గుద్దిన రంజిత్‌రెడ్డి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డిలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపునిచ్చారు. చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గంలో కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన భాధ్యత ప్రజలదేనన్నారు. కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ మంగళవారం నామినేషన్ దాఖలు చేయనున్న సందర్భంగా రాజేంద్రనగర్‌లో కేటీఆర్ రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీకి, ఎన్‌డీఏ కూటమికి 400 సీట్లు కాదు కదా కనీసం 200 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా 100%-%150 సీట్లు కదూఆ రావన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చేదెవరైనా మన వద్దకు రావాలంటే బీఆర్ఎస్‌కు మంచి సీట్లు తెచ్చుకోవాలన్నారు. బీఆర్ఎస్‌కు 8%-%10 సీట్లు వస్తే మనం చెప్పినట్లు కేంద్రంలో ఉన్న ప్రభుత్వం వింటుందన్నారు. తల్లిపాలు తాగి రొమ్ము గుద్దిన రంజిత్‌రెడ్డి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డిలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పారిపోయే పిరికిపందలకు తప్పకుండా గుణపాఠం నేర్పాలన్నారు. బలహీన వర్గాలను ఒక్కటి చేసిన బహుబలి కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో మొదటిసారిగా బీసీ అభ్యర్థి బరిలో ఉన్నారన్నారు.ప అందరం కలిసి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. అరచేతిలో వైకుంఠం చూపించిన కాంగ్రెస్ పార్టీని నిలదీయాలన్నారు. రైతుల దగ్గరకు వెళ్లి రూ.2 లక్షల హామీ నెరవేరిందా అడగాలన్నారు. మీరంతా బహుబలి సినిమా చూశారా..? అందులో రెండు పార్టీలు ఉన్నట్లే రేవంత్‌రెడ్డి మోసం పార్ట్%-%1 అయిపోతుందన్నారు. మోసం పార్ట్%-%2 స్వీకెల్ పెట్టుకున్నాడన్నారు. ఒకసారి మోసపోయింది చాలదా, ఒకసారి మోసపోతే మోసం చనేసిన వాడి తప్పు రెండోసారి మోసపోతే నమ్మిన వాళ్లది తప్పు అన్నారు. కేసిఆర్ అభివృద్ధి చేసిన పదేళ్ల పాలన ఒకవైపు 100 రోజుల అబద్ధాల పాలన మరోవైపు ఉందన్నారు. రైతు బంధు, కళ్యాణలక్ష్మి, రైతుభీమా, కేసిఆర్ కిట్ ఇలా చెప్పుకుంటూ పోతే కేసిఆర్ ఎంతో మంచి చేశాడన్నారు. చేవెళ్లలో బ్రహ్మాండమైన అభివృద్ధి చేసుకున్నాం, వికారాబాద్‌ను జిల్లా చేసుకున్నామన్నారు. 111 జీవోను కూడా ఎత్తివేసింది కేసిఆర్ మాత్రమే అన్నది గుర్తు చేసుకోవాలన్నారు. బీజేపీ పదేళ్లలో ఏమీ చేశారో చెప్పి ఓటు అడుగుమంటే చెప్పేందుకు ఒక్కటి లేదన్నారు. మోడీ తెలంగాణకు ఒక్క కాలేజ్ పెట్టినవా, స్కూల్ ఇచ్చినవా, జాతీయ ప్రాజెక్ట్ ఇచ్చినమా ఏమీ ఇచ్చినవ్ చేప్పాలన్నారు. రాముడితోని మనకు పంచాయతీ లేదు, రాముడు అందరివాడు అన్నాడు. మతం పేరుతో విద్వేషాలు నింపి ఎంపీ సీట్లు గెలవాలని భావిస్తున్న బీజేపీకి బుద్ధి చెప్పాలన్నారు. ఆడబిడ్డలు ఆలోచించాలన్నారు. మోడీ సిలిండర్ ధరను ఎంత పెంచారో గుర్తు చేసుకోవాలన్నారు. క్రూడ్ ఆయిల్ ధర తగ్గినప్పటికి పెట్రోల్, డిజిల్ ధరలు పెంచారన్నారు. 70 రూపాయల పెట్రోల్‌ను 110 చేశారన్నారు. డిజిల్ రేట్లు పెంచినందుకా, సిలిండర్ రేట్లు పెంచినందుకా, పప్పు, ఉప్పులు ఫిరం చేసినందుకా, ధరలు పెంచినందుకా ఎందుకు బీజేపీకి ఓటు వేయాలన్నారు. రాజకీయాల కోసం మతాన్ని వాడుకునే బీజేపీకి ఖచ్చితంగా బుద్ధి






చెప్పాలన్నారు. ఈ ప్రాంతానికి బీజేపీ ఏం చేసిందని కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఓటు అడుగుతున్నాడన్నారు. కృష్ణానీళ్లలో వాటా తేల్చుమంటే పదేళ్లుగా దాన్ని తేల్చలేదన్నారు. పాలమూరుకు జాతీయ హోదా ఇవ్వమంటే ఇవ్వని పార్టీ బీజేపీయే అన్నారు. బీజేపీని అడ్డుకునేది ఎవరైనా ఉన్నారంటే అది కేసిఆర్ మాత్రమేనన్నారు. ఈటల, రఘునందన్‌రావు, అరవింద్, సోయం బాపురావును ఓడించిందెవరన్నారు. కిషన్‌రెడ్డిని పోటీ చేసేందుకే భయపడేలా చేసిందే బీఆర్ఎస్ అన్న విషయం గుర్తు చేసుకోవాలన్నారు. రంజిత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరిన వెంటనే చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందన్నారు. తెలంగాణ ప్రజలు మంచోళ్లు, అమ్మలాంటి పార్టీని మోసం చేసిన రంజిత్‌రెడ్డికి ఖచ్చితంగా బుద్ధి చెప్తారన్నారు. చేవెళ్లలో బలహీన వర్గాల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుందామన్నారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిధులు హాజరైన మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, అరికెపూడి గాంధీ, కాలే యాదయ్య, స్వామి గౌడ్,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చేవెళ్ల పార్లమెంట్‌లో ఎంపిగా డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

### తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్‌మెంట్ ఫెడరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్





**గండిపేట్(క్రైం మిర్రర్):** చేవెళ్ల పార్లమెంట్‌లో ఎంపిగా డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం అని తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్‌మెంట్ ఫెడరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం సులేమాన్‌నగర్ డివిజన్‌లో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజన్ అధ్యక్షులు ఇస్మాయిల్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో బొర్రా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ హజరై ఇంటింటికి తిరుగుతూ ప్రజలను కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఇచ్చిన హామీలను వరుసగా నెరవేర్చిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించాలని సూచించారు. నాలుగు నెలల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలందరికి తెలియజేయాలన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పది లక్షలు ఉచిత వైద్య సౌకర్యం, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహలక్ష్మి పథకం ద్వారా గృహిణిలకు 500లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా బస్సు సౌకర్యం, ధరణి సమస్యల పరిష్కారం కోసం ధరణి పోర్టల్‌లో రైతులకు వెసులుబాటు, రైతు భరోసా పథకం ద్వారా ఐదు ఎకరాల వరకు రైతు బంధు, వ్యవస్తీకృతం కాని వర్గాలకు ముఖ్యంగా ఓఎల్‌ఏ మొదలైన వాటిలో పని చేసే వాటికి ఐదు లక్షల భీమా సౌకర్యం, పార్లమెంట్ ఎన్నికల కోడ్ దృష్యా ఆలస్యమైన రెండు లక్షల రుణమాఫీ ఆగస్టులోపు అమలు చేయడం, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన హామీలన్నిటిని పూర్తి చేసేది మనమేనని పేర్కొన్నారు. ఇంటింటి ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు, బూత్ లెవల్ సభ్యులందరు పకడ్బందీగా ప్రజలను కలిసి వారికి తెలియజేయాలని సూచించారు. చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేసేందుకు అందరం కృషి చేసి ఎంపిగా డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
జాతీయం
బుధవారం
24-4-2024


# పిఠాపురంలో జనసేనాని నామినేషన్

## పవన్ కళ్యాణ్ సంపాదన రూ.114.76,78,300.. అఫిడవిట్‌లో పేర్కొన్న నేత





**కాకినాడ, (క్రైమ్ మిర్రర్):** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్.. పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి పవన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నటుడు నాగబాబు, పిఠాపురం టీడీపీ ఇంచార్జి వర్మ పాల్గొన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం చేబ్రోలులోని నివాసం నుంచి పవన్ భారీ ర్యాలీగా బయల్దేరారు. ఈ ర్యాలీ చేబ్రోలు నుంచి పిఠాపురంలోని పాదగయ క్షేత్రం వరకు కొనసాగింది. జనసేన కార్యకర్తలు, ఆయన అభిమానులు ఈ ర్యాలీలో భారీ సంఖ్యలో పాల్గొన్నారు. పవన్ జాతీయ జెండా పట్టుకుని ప్రజలకు అభివాదం చేస్తుండగా ర్యాలీ ముందుకు సాగింది.ఈ సందర్భంగా సమర్పించిన ఎన్నికల అఫిడవిట్ లో గత అయిదు ఆర్థిక సంవత్సరాల ఆదాయం, అప్పులు, చెల్లించిన పన్నుల వివరాలు జనసేనాని తెలిపారు. గత 5 ఏళ్లలో పవన్ కళ్యాణ్ సంపాదన రూ.114.76,78,300 (నూట పద్నాలుగు కోట్ల 76 లక్షల 78 వేల 3 వందల రూపాయలు)గా ఉంది. తన సంపాదనకు సంబంధించి ఆదాయ పన్నుగా రూ.47,07,32,875 (47 కోట్ల 7 లక్షల 32 వేల 8 వందల డెబ్భై ఐదు రూపాయాలు), జీఎస్టీ రూపంలో మరో రూ.28,84,70,000 (28 కోట్ల 84 లక్షల 70 వేల రూపాయలు) పవన్ కళ్యాణ్ చెల్లించారు. ఎన్నికల అఫిడవిట్ లో పవన్ కళ్యాణ్ తన అప్పుల గురించి వెల్లడించారు. పవన్ కళ్యాణ్ కు ఓవరాల్ గా అప్పులు రూ.64,26,84,453 (64 కోట్ల 26 లక్షల 84 వేల 4 వందల 53 రూపాయలు) ఉన్నాయి. ఇందులో వివిధ బ్యాంకుల నుంచి రూ.17,56,84,453 (17 కోట్ల 56 లక్షల 84 వేల 4 వందల యాభై మూడు రూపాయలు) అప్పుగా తీసుకున్నారు. వ్యక్తుల నుంచి పవన్ కళ్యాణ్ తీసుకున్న అప్పులు రూ.46,70,000 (46 లక్షల 70 వేల రూపాయలు) ఉన్నాయి. పవన్ కళ్యాణ్ వివిధ సంస్థలకు, జనసేన పార్టీ చేపట్టే సేవా కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాల నిమిత్తం విరాళాలు అందించారు. ఇందులో జనసేనకు రూ.17,15,00,000 ఉన్నాయి. పార్టీ చేపట్టిన కౌలు రైతు భరోసా, క్రియాశీలక కార్యకర్తలకి ప్రమాద బీమా లాంటి కార్యక్రమాలకు ఉపయోగపడేలా వేర్వేరు సందర్భాలలో విరాళాలు ఇచ్చారు. వివిధ సంస్థలకు రూ.3,32,11,717 (రూ.3 కోట్ల 32 లక్షలు) విరాళాలు అందచేశారు.

## దేశ వ్యాప్తంగా మండిపోతున్న ఎండలు

**ఉదయం నుంచే భగభగమండిపోతున్న భానుడు**

**ఎనిమిది రోజుల పాటు వేడి తరంగాలు ఉండే అవకాశం**

భారత వాతావరణ శాఖ పలు హెచ్చరికలు జారీ

న్యూఢిల్లీ,ఏప్రిల్23(ఆర్ఎన్ఎ): దేశ వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. బయటకు రావాలంటేనే ప్రజలు హడలెత్తిపోతున్నారు. ఉదయం నుంచే భానుడు భగభగమండి పోతున్నాడు. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ తాజాగా మరికొన్ని హెచ్చరికలు జారీ చేసింది. రాబోయే ఐదు రోజుల్లో దేశ వ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో ఎండతో పాటు వేడి గాలులు వీస్తాయని తెలిపింది. ప్రధానంగా పశ్చిమ బెంగాల్, ఒడిశా, జార?ండ్, బీహార్‌లోని పలు ప్రాంతాల్లో వేడి పరిస్థితులు కొనసాగుతాయని వెల్లడించింది. ఇక గాలిలో అధిక తేమ కారణంగా కోస్తా ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, పుదుచ్చేరి, కర్నాటక, గోవా, కేరళ, పశ్చిమ బెంగాల్, బీహార్‌లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని సూచించింది.

## జగన్ పాలనలో తీవ్రంగా నష్టపోయిన రాష్ట్రం


(మొదటి పేజీ తరువాయి)

పోలవరం సహా సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం. ఉద్యోగుల పెండింగ్ బకాయిలు ఇస్తాం. డ్వాక్రా సంఘాలకు రూ.10లక్షల వరకు వడ్డీలేని రుణాలిస్తాం. మేం వచ్చాక ఇంటి పన్నులు నియంత్రణ చేస్తాం. పాతపట్నం ప్రజలు కొత్త చరిత్ర రాసేందుకు సిద్ధమయ్యారు. ఈ ఎన్నికల్లో ఉత్తరాంధ్రలో క్లీన్ స్వీప్ చేస్తున్నాం అని చంద్రబాబు అన్నారు.ప్రచార సభలో ఎంపి రామ్మోమన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు జడ్జి ముందు ప్రమాణం చేశారు. విజయనగరం జిల్లా పర్యటనలో ఉన్న చంద్రబాబు.. నగరంలోని గజపతినగరం సివిల్ జడ్జి కోర్టులో ఎన్నికల నామినేషన్ అఫిడవిట్ దాఖలు చేశారు. అనంతరం జడ్జి ఎదుట అఫిడవిట్‌తో చంద్రబాబు ప్రమాణం చేశారు. ఎందుకు ప్రమాణం చేయాల్సి వచ్చిందంటే.. కుప్పం టీడీపీ అభ్యర్థిగా చంద్రబాబు తరఫున ఆయన సతీమణి నారా భువనేశ్వరి నామినేషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ నెల 19న ఈ నానిమేషన్లు దాఖలు చేయడం జరిగింది. అయితే.. ఒకరి తరఫున మరొకరు నామినేషన్లు దాఖలు చేస్తే.. ఇలా జడ్జికి నామినేషన్ పత్రాలు సమర్పించి.. ప్రమాణం చేయాల్సి ఉంటుంది.. అందుకే భువనేశ్వరి నామినేషన్లు దాఖలు చేయగా.. చంద్రబాబు ఇప్పుడు ప్రమాణం చేశారు. ఇదిలా ఉంటే.. ఆంధ్రప్రదేశ్‌లో ఏప్రిల్ 18 నుంచి ప్రారంభమైన నామినేషన్ల పర్వం ఇంకా కొనసాగుతోంది. ఇప్పటికే వందల సంఖ్యలో అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడం జరిగింది. మరికొన్ని స్థానాల్లో మార్పులు, చేర్పులు ఇంకా జరుగుతూనే ఉన్నాయి. ఇదిలా ఉంటే.. చంద్రబాబు విజయనగరం పర్యటనకు రావడంతో రసవత్తరంగా రాజకీయం మారింది. తమకు టిక్కెట్లు రాలేదని అలకబూని, పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్న నేతలతో కీలక సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున, మాజీ ఎమ్మెల్యే కెఎ నాయుడుతో బాబు చర్చించారు. సుమారు అరగంటపాటు అసంతృప్తులతో జరిగిన ఈ చర్చలు ఫలించాయి. అనంతరం బొండపల్లిలో మహిళా సదస్సుకు కిమిడి, నాయుడు ఇద్దరూ హాజరయ్యారు.

# కాంగ్రెస్ హయాంలో "హనుమాన్ చాలీసా" విన్నా నేరమే

**మత విశ్వాసాలను అనుసరించడం కూడా కష్టంగా ఉండేది**

**కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్రమోడీ విమర్శలు**



**టోంక్, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్రమోడీ విమర్శల దాడిని పెంచారు. రాజస్థాన్ టోంక్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సమయంలో ఒకరు తమ మత విశ్వాసాలను అనుసరించడం కూడా కష్టంగా ఉండేదని అన్నారు. ఆ పార్టీ హయాంలో హనుమాన్ చాలీసా వినడం కూడా నేరమే అని ఆరోపించారు. దేశం మొత్తం హనుమాన్ జయంతి జరుపుకుంటున్న వేళ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవల రాజస్థాన్ బన్స్వారా ర్యాలీలో 'సంపదని పంచడం'పై తాను చేసిన వ్యాఖ్యల్ని ప్రధాని మోడీ మరోసారి ప్రస్తావించారు. ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్, ఇండియా కూటమికి కోపం తెప్పించాయని, వారు ప్రతీచోట నరేంద్రమోడీని విమర్శించడం ప్రారంభించారని అన్నారు. బెంగళూర్‌లో ఇటీవల ఓ షాప్ కీపర్ హనుమాన్ చాలీసా వింటున్న క్రమంలో మరో వర్గానికి చెందిన యువకులు తీవ్రంగా కొట్టారు. దీనిని ప్రస్తావిస్తూ ప్రధాని మాట్లాడారు. " ఒక పేదవాడు తన చిన్న దుకాణంలో హనుమాన్ చాలీసా వింటూ కూర్చున్నాడు. అతడిని రక్తం కారేలా కొట్టారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నడుపుతోంది." అని అన్నారు. "అయోధ్య రామ మందిర ఆహ్వానాన్ని తిరస్కరించారు కాబట్టి, వారి సహాయకులు, అనుచరులు హనుమాన్ చాలీసా వింటున్న ప్రజల్ని సులభం కొట్టవవచ్చు." అని చెప్పారు. మీ సంపదను లాక్కుని ఎంపికైన వ్యక్తులకు పంచేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నుతుందనే సత్యం దేశం ముందుందని చెప్పారు. "రెండు మూడు రోజుల క్రితం, నేను కాంగ్రెస్ ఓటు బ్యాంక్ రాజకీయాలరు, బుజ్జగింపు రాజకీయాలను బయటపెట్టాను. ఇది కాంగ్రెస్, ఇండియా కూటమిని కోపం తెప్పించింది. వారు ప్రతీ చోట ప్రధాని మోడీని దుర్వినియోగం చేయడం ప్రాంరభించారు. నిజాలకు కాంగ్రెస్ ఎందుకు భయపడుతోంది..?" అని ప్రధాని మోడీ అన్నారు. తాను చేసిన 90 సెకన్ల ప్రచారం కాంగ్రెస్‌లో భయనాన్ని పెంచిందని అన్నారు. మీ ఆస్తుల్ని లాక్కుని ప్రత్యేక వ్యక్తులకు పంచడానికి కాంగ్రెస్ కుట్రలు చేస్తుందనే సత్యాన్ని చెప్పానని అన్నారు. చివకు వారు మన తల్లులు, సోదరీమణుల బంగారాన్ని, మంగళసూత్రాలను కూడా వదిలిపెట్టబోరని నిన్న అన్నారు. ప్రజల సంపదపై సర్వే చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో రాసి ఉందని, సంపదపై ఎక్స్‌రే చేస్తామని కాంగ్రెస్ నాయకుడు ఒక ప్రసంగంలో చెప్పారని, మోడీ రహస్యాన్ని బయటపెట్టడానే మీ రహస్య ఎజెండా బయటపడిందని మీరు భయపడుతున్నారని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఒకరి విశ్వాసాన్ని అనుసరించడం కష్టమని ప్రధాని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో హనుమాన్ చాలీసా వినడం కూడా నేరంగా మారిందని ఆయన అన్నారు. ఇక, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే మన సైనికులకు వన్ ర్యాంక్ వన్ పెన్షన్ అమలు జరిగేది కాదని నరేంద్ర మోడీ అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉంటే దేశంలో ఎక్కడో ఒక చోట బాంబు పేలుళ్లు జరిగేవన్నారు. రాజస్థాన్ లో వరుస పేలుళ్ల నిందితులను కాంగ్రెస్ కాపాడి పాపానికి పాల్పడిందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉంటే అవినీతికి కొత్త మార్గాలను అన్వేషిస్తుంది.. కాంగ్రెస్ హయాంలో మహిళలపై జరిగిన అఘాయిత్యాలు రాజస్థాన్ నెంబర్-1 స్థానంలో ఉందని ఎద్దేవా చేశారు. అలాగే, తనకు దేశ ప్రజలందరి ప్రేమ, ఆశీస్సులు, ఉత్సాహం లభించాయని ప్రధాని మోడీ చెప్పారు. ఈ రోజు హనుమాన్ జయంతి శుభ సందర్భంగా.. ప్రతి ఒక్కరికీ నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని నరేంద్ర మోడీ వెల్లడించారు.కాగా, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దళితులు, వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లను విచ్ఛిన్నం చేసి వారి ప్రత్యేక ఓటుకు ప్రత్యేక రిజర్వేషన్లు ఇవ్వాలని కోరుకున్నారని ప్రధాని మోడీ తెలిపారు. అయితే, రాజ్యాంగం దానికి పూర్తిగా వ్యతిరేకం అన్నారు. దళితులు, వెనుకబడిన తరగతులు, గిరిజనులకు బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ హక్కును మత ప్రాతిపదికన ముస్లింలకు ఇవ్వాలని ఇండియా కూటమి కోరుతుంది.. కాంగ్రెస్ చేస్తున్న ఈ కుట్రలకు.. దళితులు, వెనుకబడిన తరగతులు, గిరిజనులకు రిజర్వేషన్లు రద్దు చేయడం గానీ, మతం ఆధారంగా విభజించడం గానీ కుదరదు అని ప్రధాని మోడీ తెలిపారు.

## తనిఖీల్లో పట్టుబడ్డ బంగారం, వెండి

**తిరుపతి, (క్రైమ్ మిర్రర్):** అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో దేశవ్యాప్తంగా అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. దీంతో పలు ప్రాంతాల్లో నగదు, బంగారం భారీగా పట్టుబడుతోంది. ఈ నేపథ్యంలోనే.. తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం బుధనం దగ్గర పోలీసులు తనిఖీలు చేయగా.. కారులో భారీగా బంగారం, వెండి పట్టుబడ్డాయి. ఎలాంటి పత్రాలు లేకపోవడంతో నగదు తరలిస్తున్న ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు. పట్టుబడ్డ సొత్తు విలువ సువారు 9 కోట్లు విలువ చేస్తునందిన పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## చైల్డ్‌కేర్ లీవ్‌లను తిరస్కరించలేం..



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** చైల్డ్ కేర్ లీవ్‌పై సుప్రీం కోర్టు వికలాంగ పిల్లల సంరక్షణకు సెలవు ఇవ్వకపోవడాన్ని సుప్రీంకోర్టు తీవ్రమైన అంశంగా పరిగణించింది. వికలాంగ బిడ్డను చూసుకునే తల్లికి శిశు సంరక్షణ సెలవును నిరాకరించడం శ్రామికశక్తిలో మహిళల సమాన భాగస్వామ్యాన్ని నిర్ధారించే రాష్ట్ర రాజ్యాంగ విధిని ఉల్లంఘించడమేనని సోమవారం పేర్కొంది. వికలాంగులైన పిల్లలతో పనిచేసే మహిళలకు చైల్డ్ కేర్ లీవ్ (సీసీఎల్) మంజూరు చేసే అంశంపై విధాన నిర్ణయం తీసుకోవడానికి హిమాచల్ ప్రదేశ్ చీఫ్ సెక్రటరీ అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేయాలని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దివాలాతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. పిటిషన్‌లో తీవ్రమైన అంశం లేవనెత్తబడిందని, శ్రామికశక్తిలో మహిళలు పాల్గొనడం ప్రత్యేక హక్కు కాదని, రాజ్యాంగపరమైన అవసరం అని, ఆదర్శవంతమైన యజమానిగా ఉన్న రాష్ట్రానికి ఇది తెలియదని పేర్కొంది. ఈ కేసులో కేంద్రాన్ని పార్టీగా చేర్చి, దానిపై నిర్ణయం తీసుకునేందుకు అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి సహాయం కోరాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. పిటిషనర్ మహిళ హిమాచల్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. పిటిషనర్ మహిళ (రాష్ట్రంలో భౌగోళిక విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు)కు సీసీఎల్ మంజూరు చేయాలనే పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర అధికారులను కోర్టు ఆదేశించింది. వారి కుమారుడు జన్యుపరమైన రుగ్మతతో బాధపడుతున్నాడు. పుట్టినప్పటి నుండి అనేక శస్త్రచికిత్సలు చేయించుకున్నాడు. ఆమె కొడుకు చికిత్స కొరకు సీసీఎల్ అప్లై చేయగా.. సెంట్రల్ సివిల్ సర్వీసెస్ నిబంధనల కారణంగా ఆమె సీసీఎల్‌ను తిరస్కరించబడింది. ఈ క్రమంలోనే ఆమె న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చింది. అటువంటి సెలవులను తిరస్కరించడం వల్ల పని చేసే తల్లి తన ఉద్యోగాన్ని విడిచిపెట్టవలసి వస్తుందని, ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలతో ఉన్న స్త్రీకి ఇది చాలా ముఖ్యమైనదని ధర్మాసనం పేర్కొంది. వికలాంగుల హక్కుల చట్టం, 2016కి అనుగుణంగా సీసీఎల్‌పై విధానాన్ని సవరించాలని బెంచ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.ఈ కమిటీలో చీఫ్ సెక్రటరీతో పాటు రాష్ట్ర మహిళా శిశు అభివృద్ధి, సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి కూడా ఉంటారని, జూలై 31లోగా సీసీఎల్ ఏ అంశంపై నిర్ణయం తీసుకోవాలని ఆదేశాల్లో పేర్కొన్నారు.

## అన్నా రాంబాబు నామినేషన్‌తో మార్మోగిన మార్కాపురం

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ప్రకాశం జిల్లా మార్కాపురం నియోజకవర్గం నుంచి వైసీపీ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా అన్నా రాంబాబు నామినేషన్ దాఖలు చేశారు. ఇక, అన్నా రాంబాబు నామినేషన్?తో మార్కాపురం మార్మోగిపోయింది. అట్టహాసంగా వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నామినేషన్ కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో వేలాది మందితో భారీగా ర్యాలీతో వెళ్లారు. ప్రాణం ఉన్నంత వరకు ప్రజాసేవే.. నా లక్ష్యం అని ఆయన చెప్పుకొచ్చారు. అన్నా రాంబాబు నామినేషన్ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలి వచ్చారు. ఇక, పలువురిని సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్యే అన్నా రాంబాబుతో పాటు కుటుంబ సభ్యులను మత పెద్దలు ఆశీర్వదించి ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కాపురంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు గెలుపు తథ్యం అని ఒంగోలు వైసీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తెలిపారు. భారీ గజమాలతో ఎమ్మెల్యే అభ్యర్థిని వైసీపీ నాయకులు సన్మానించారు. ఇక, సబ్ కలెక్టర్ రాహుల్ మీనాకు ఎమ్మెల్యే అన్నా రాంబాబు నామినేషన్ పత్రాలు అందించారు.

## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు మేం వ్యతిరేకం

**కార్మికులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది**

**విశాఖ స్టీల్ ప్లాంట్‌పై సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు**




**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో తన వైఖరిని మరోసారి స్పష్టం చేశారు వైసీపీ అధినేత, సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. విశాఖపట్నం జిల్లా ఎండాడ నైట్ స్టే పాయింట్ వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ను కలిశారు విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట సమితి నాయకులు. విశాఖ ఉక్కు కర్మాగారం సమస్యను సీఎంకు నివేదించారు కార్మిక సంఘాల నాయకులు. ఇక, ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులతో మాట్లాడిన సీఎం.. రాష్ట్ర ప్రభుత్వం, వైయస్సార్సీపీ కూడా స్టీల్ ప్లాంట్ విషయంలో కార్మికులకు అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.. ఈ సమస్యపైమొదటిసారిగా కార్మికుల తరపున రాష్ట్ర ప్రభుత్వమే గళమెత్తింది.. తొలిసారిగా ప్రధానికి లేఖ కూడా రాశామని గుర్తుచేశారు. స్టీల్ ప్లాంట్ కర్మాగారం అంశంపై పరిష్కారాలు కూడా సూచించాం అన్నారు

క్రైమ్ మిర్రర్
స్పోర్ట్స్
10 బుధవారం 24-4-2024

# గుకేశ్ 'భూకంపం' తెచ్చాడు!

## గ్యారీ కాస్పరోవ్ ప్రశంస




గ్యారీ కాస్పరోవ్ ప్రశంస టొరంటో: క్యాండిడేట్స్ టోర్నీలో విజేతగా నిలిచి వరల్డ్ చెస్ చాంపియన్‌షిప్ పోరుకు అర్హత సాధించిన భారత యువ గ్రాండ్‌మాస్టర్ దొమ్మరాజు గుకేశ్‌పై 'ఆల్‌టైమ్ గ్రేట్' గ్యారీ కాస్పరోవ్ ప్రశంసలు కురిపించాడు. ప్రపంచ చెస్‌లో కొత్త మార్పునకు ఇది సూచన అని ఈ మాజీ వరల్డ్ చాంపియన్ అభిప్రాయపడ్డాడు. 'గుకేశ్‌కు అభినందనలు. టొరంటోలో ఒక భారతీయుడు భూకంపం సృష్టించాడు. 17 ఏళ్ల కుర్రాడు చైనా చాంపియన్ డింగ్ లిరెన్‌ను ఢీకొనబోతుండటం ప్రపంచ చెస్‌లో ఆధిక్యం ఒక దిక్కు నుంచి మరో దిక్కుకు మారిందనేదానికి సరైన సూచిక. విశ్వనాథన్ ఆనంద్ 'పిల్లలు' అన్ని చోట్లా దూకుడు ప్రదర్శిస్తున్నారు. గుకేశ్ మరింత పైకి ఎదుగుతాడు. చైనా, భారత్‌కు చెందిన కుర్రాళ్లు చెస్‌లో ఏదైనా సాధించే సంకల్పంతో దూసుకుపోతుంటే ఇంగ్లండ్, అమెరికా జూనియర్ ఆటగాళ్లు మాత్రం చూస్తూనే ఉండిపోతున్నారు' అని కాస్పరోవ్ వ్యాఖ్యానించాడు.ఆదివారం ముగిసిన క్యాండిడేట్స్ చెస్ టోర్నీలో ఓపెన్ విభాగంలో భారత్ నుంచి గుకేశ్, ప్రజ్ఞానంద, విదిత్ సంతోష్ గుజరాతి పోటీపడ్డారు. గుకేశ్ విజేతగా అవతరించగా... ప్రజ్ఞానంద ఐదో స్థానంలో, విదిత్ ఆరో ర్యాంక్‌లో నిలిచారు. ఇదే టోర్నీ మహిళల విభాగంలో భారత గ్రాండ్‌మాస్టర్లు కోనేరు హంపి రన్నరప్‌గా నిలువగా, వైశాలికి నాలుగో స్థానం లభించింది.

# లక్నో ధమాకా..

## సీఎస్‌కేపై వరుసగా రెండో మ్యాచ్‌లో విజయం

## స్టొయినిస్ అజేయ శతకం.. రుతురాజ్, దూబే మెరుపులు వృథా

**ఇటీవలే సొంతగడ్డపై చెన్నై సూపర్‌కింగ్స్‌కు ఓటమి రుచి చూపించిన లక్నో సూపర్ జెయింట్స్ వరుసగా రెండో మ్యాచ్‌లోనూ ఆ జట్టుకు షాకిచ్చింది. వేదిక మారినా చెన్నైకి ఓటమి తప్పలేదు. పెట్టని కోట లాంటి చెపాక్ స్టేడియంలో డిఫెండింగ్ చాంపియన్‌కు దిమ్మతిరిగే షాక్ ఇచ్చింది. రుతురాజ్ గైక్వాడ్ అజేయ శతకానికి తోడు దూబే సిక్సర్లతో చెన్నై బ్యాటింగ్‌లో 210 పరుగులు చేసినా వాటిని కాపాడుకోలేకపోయింది. లక్నో డేంజరస్ బ్యాటర్ మార్కస్ స్టొయినిస్ దంచికొట్టడంతో సొంత ఇలాఖాలో చెన్నై చిత్తైంది. ఈ విజయంతో లక్నో నాలుగో స్థానానికి చేరుకోగా, చెన్నై ఐదులో ఉంది.**



చెన్నై : డిఫెండింగ్ చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్‌కు లక్నో సూపర్ జెయింట్స్ ఈ సీజన్‌లో డబుల్ స్ట్రోక్ ఇచ్చింది. ఈనెల 19న లక్నోలో చెన్నైని ఓడించిన కెఎల్ రాహుల్ సేన.. మంగళవారం సీఎస్‌కే సొంతగడ్డపైనా అదే ఫలితాన్ని రిపీట్ చేసింది. మొదట బ్యాటింగ్ చేసిన చెన్నైకి కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (60 బంతుల్లో 108 నాటౌట్, 12 ఫోర్లు, 3 సిక్సర్లు) సెంచరీకి తోడు శివమ్ దూబే (27 బంతుల్లో 66, 3 ఫోర్లు, 7 సిక్సర్లు) మెరుపులు మెరిపించడంతో 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 210 పరుగులు చేసింది. భారీ ఛేదనలో 'లక్నో హల్క్' మార్కస్ స్టొయినిస్ (63 బంతుల్లో 124 నాటౌట్, 13 ఫోర్లు, 6 సిక్సర్లు) వీరవిహారంతో ఆ జట్టుకు 19.3 ఓవర్లలోనే విజయాన్ని కట్టబెట్టాడు. స్టొయినిస్‌కే 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

### గైక్వాడ్ శతకం.. దూబే దుమారం

టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు వచ్చిన చెన్నై ఆదిలోనే రహానే (1) వికెట్, డారిల్ మిచెల్ (11) వికెట్లను కోల్పోయినా రుతురాజ్ మాత్రం బౌండరీలతో లక్నో బౌలర్లపై విరుచుకుపడ్డాడు. జడేజా (16) నిష్క్రమణ తర్వాత వచ్చిన దూబే బాదుడుతో సీఎస్‌కే ఇన్నింగ్స్ స్వరూపమే మారిపోయింది. స్టొయినిస్ వేసిన 13వ ఓవర్లోనే తొలి సిక్సర్ బాదిన అతడు.. యశ్ ఠాకూర్ 16వ ఓవర్లో హ్యాట్రిక్ సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. తర్వాత బాధితుడు మోహ్సిన్ ఖాన్. 19వ ఓవర్లో 6,4,6తో 22 బంతుల్లోనే అర్ధ శతకం పూర్తిచేశాడు. అంతకంటే ముందే ఠాకూర్ వేసిన 18వ ఓవర్లో గైక్వాడ్ 6, 4 తో 56 బంతుల్లోనే శతకం పూర్తిచేశాడు.

### స్టొయినిస్ షో..

భారీ ఛేదనలో లక్నో ఇన్నింగ్స్ మూడో బంతికే ప్రమాదకర ఓపెనర్ క్వింటన్ డికాక్ వికెట్ కోల్పోయింది. కెప్టెన్ కెఎల్ రాహుల్ (16) కూడా విఫలమయ్యాడు. ఏడు ఓవర్లు ముగిసేపటప్పటికీ ఆ జట్టు చేసింది 51 పరుగులే. కానీ వన్‌డౌన్‌లో వచ్చిన స్టొయినిస్ చాలాకాలం తర్వాత బాధ్యతాయుత ఇన్నింగ్స్ ఆడాడు. 26 బంతుల్లోనే 50 పరుగులు పూర్తిచేసిన అతడు.. నికోలస్ పూరన్ (15 బంతుల్లో 34, 3 ఫోర్లు, 2 సిక్సర్లు) అండతో రెచ్చిపోయాడు. 34 బంతుల్లోనే 70 పరుగుల ఈ భాగస్వామ్యానికి పతిరాన తెరదించినా స్టొయినిస్ మాత్రం దంచికొట్టాడు. 56 బంతుల్లోనే సెంచరీ పూర్తిచేసిన అతడు.. ఆఖరి ఓవర్లో 15 రన్స్ రాబట్టి లక్నోకు విజయాన్ని అందించాడు.

**చెన్నై:** 20 ఓవర్లలో 210/4 (రుతురాజ్ 108 నాటౌట్, దూబే 66, హెన్రీ 1/28, ఠాకూర్ 1/47).

**లక్నో:** 19.3 ఓవర్లలో 213/4 (స్టొయినిస్ 124 నాటౌట్, పూరన్ 34, పతిరాన 2/35, చాహర్ 1/11)



# జొకోవిచ్‌కు లారియస్ అవార్డు

పురుషుల టెన్నిస్ ప్రపంచ నంబర్‌వన్ నొవాక్ జొకోవిచ్ ప్రతిష్టాత్మక లారియస్ వరల్డ్ స్పోర్ట్స్ వార్షిక అవార్డుల్లో మెరిశాడు. 2023 సంవత్సరానికిగాను పురుషుల విభాగంలో ఈ సెర్బియా దిగ్గజం 'ఉత్తమ క్రీడాకారుడు' పురస్కారం గెల్చుకున్నాడు.జొకోవిచ్‌కు ఈ అవార్డు లభించడం ఇది ఐదోసారి. 2023లో జొకోవిచ్ ఆస్ట్రేలియన్ ఓపెన్, ఫ్రెంచ్ ఓపెన్, యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ సాధించడంతోపాటు వింబుల్డన్ టోర్నీలో రన్నరప్‌గా నిలిచాడు. సీజన్‌ను టాప్ ర్యాంక్‌తో ముగించాడు. మహిళల విభాగంలో స్పెయిన్ ఫుట్‌బాల్ ప్లేయర్ బొన్మాటి 'ఉత్తమ క్రీడాకారిణి' అవార్డు అందుకుంది.

# తొలి రౌండ్‌లోనే రష్మిక పరాజయం

షార్లోట్స్‌విల్ డబ్ల్యూ-75 మహిళల టెన్నిస్ టోర్నీలో హైదరాబాద్ అమ్మాయి భమిడిపాటి శ్రీవల్లి రష్మిక పోరాటం తొలి రౌండ్‌లోనే ముగిసింది. అమెరికాలోని వర్జీనియా రాష్ట్రంలో జరుగుతున్న ఈ టోర్నీలో సింగిల్స్ క్వాలిఫయింగ్ తొలి రౌండ్‌లో రష్మిక 2-6, 2-6తో గాబ్రియేలా ఫ్రైస్ (అమెరికా) చేతిలో ఓడిపోయింది. 84 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో రష్మిక తన సర్వీస్‌ను నాలుగుసార్లు కోల్పోయింది.

# భారత నంబర్‌వన్‌గా శ్రీజ

## తెలంగాణ టీటీ క్రీడాకారిణి ఘనత



న్యూఢిల్లీ: రెండుసార్లు జాతీయ చాంపియన్, తెలంగాణ క్రీడాకారిణి ఆకుల శ్రీజ భారత టేబుల్ టెన్నిస్ (టీటీ) మహిళల సింగిల్స్ నంబర్‌వన్ ర్యాంకర్‌గా అవతరించింది. మంగళవారం విడుదల చేసిన అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ సమాఖ్య (ఐటీటీఎఫ్) తాజా ర్యాంకింగ్స్‌లో శ్రీజ ఒక స్థానం మెరుగుపర్చుకొని 38వ ర్యాంక్‌లో నిలిచింది. ఇప్పటి వరకు భారత నంబర్‌వన్‌గా ఉన్న మనిక బత్రా రెండు స్థానాలు పడిపోయి 39వ ర్యాంక్‌కు చేరుకుంది. భారత్ నుంచి యశస్విని 99వ ర్యాంక్‌లో, అర్చన కామత్ 100వ ర్యాంక్‌లో ఉన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఇండియా (ఆర్‌బీఐ)లో అసిస్టెంట్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న 25 ఏళ్ల శ్రీజ ఈ ఏడాది నిలకడగా రాణిస్తూ ప్రపంచ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటీటీ) సర్క్యూట్‌లో రెండు టైటిల్స్ సాధించింది. 2022 కామన్వెల్త్ గేమ్స్‌లో ఆచంట శరత్ కమల్‌తో కలిసి శ్రీజ మిక్స్‌డ్ డబుల్స్‌లో స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది. పురుషుల సింగిల్స్ ర్యాంకింగ్స్‌లో శరత్ కమల్ 37వ ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. సత్యన్ జ్ఞానశేఖరన్ 60వ స్థానంలో, మానవ్ ఠక్కర్ 61వ స్థానంలో, హర్మీత్ దేశాయ్ 64వ ర్యాంక్‌లో ఉన్నారు. హైదరాబాద్ ప్లేయర్ సూరావజ్జుల స్నేహిత్ 147వ ర్యాంక్‌లో నిలిచాడు.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.